నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 30-10-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:77 పేజీలు:68 వెల: రూ.1/-

నేటి కందం-నేటికి అందం

గిరిజన విద్యార్థితతికి
సరియగు శిక్షణ నొసంగి సముచిత రీతిన్
పరిసేవ రాష్ట్రమున కిడ
నరవరుడగు చంద్రబాబు నాయుడు తలచెన్ !!

(పోటీ పరీక్షల కోసం రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు మారికవలసలో శిక్షణాలయాన్ని చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారు.)

-రాధశ్రీ
సెల్:9494481210



చురక

ప్రభుత్వం అఖిలపక్ష
పార్టీల మీటింగు
ఎల్ నినో పరిస్థితులు
ఎదుర్కొనే ఘాటింగ్ .
అందరినీ కలుపుకొని
అడుగేస్తేనే ఫలితం
విస్మరిస్తే అడుగడుగున
విమర్శలే జ్వలితం.

-వేల్పుల నారాయణ
9440433475



జర్నలిస్టులను ఫేస్ చేసే ధైర్యం మోదీ చేయరు

-ఇండియా కూటమి ర్యాలీకి రైళ్లు నిరాకరించడం కుట్ర: టీపీసీసీ అధ్యక్షుడు

హైదరాబాద్, అక్టోబర్ 29: బీజేపీ అగ్రనేతల కంచుకోటల్లో ఆ పార్టీ అభ్యర్థులు ఓటమి పాలవడం ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎన్ని స్థానాలు గెలిచామన్నదే కాకుండా.. ఎక్కడ గెలిచామన్నది కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నాగ్‌పూర్, వారణాసి వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల విజయాలు బీజేపీకి గట్టి సందేశమని అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ నాయకత్వంపై విమర్శలు గుప్పించారు.

ప్రధాని నరేంద్ర మోదీ మీడియాను ఎదుర్కొనేందుకు వెనుకాడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ధైర్యం ప్రధానికి లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన నాయకులు మీడియా ప్రశ్నలను ఎదుర్కోవాలని అన్నారు.

బీజేపీ బలమైన ప్రాంతాలుగా భావించే చోట్ల ఆ పార్టీకి ఎదురైన ఎన్నికల ఫలితాలను మహేశ్‌కుమార్ గౌడ్ ప్రస్తావించారు. నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ విజయం సాధించి బీజేపీకి సవాల్ విసిరిందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు గెలవడాన్ని బీజేపీ పాలనపై ప్రజల అసంతృప్తికి ఉదాహరణగా అభివర్ణించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పాట్నా ప్రాంతంలో ఆర్జేడీ అభ్యర్థి విజయం సాధించారని, పుణెలో ఎన్సీపీ అభ్యర్థి హర్షత్ దేశ్‌ముఖ్ గెలిచారని తెలిపారు. గోరఖ్‌పూర్‌లో బీజేపీ కేవలం 307 ఓట్ల తేడాతో విజయం సాధించిందని పేర్కొంటూ, ఆ ప్రాంతాల్లోని ఎన్నికల ఫలితాలపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సిద్ధాంతాలను ప్రజలు తిరస్కరిస్తున్నారనేందుకే ఈ ఫలితాలు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. యువతలో మోదీ పాలనపై అసంతృప్తి పెరుగుతోందని ఆరోపించారు. బంకీపూర్ నుంచి వారణాసి వరకు వివిధ ప్రాంతాల్లో వచ్చిన ఫలితాలను అన్ని వర్గాల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తితో ముడిపెట్టారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీ వ్యతిరేక శక్తులు మరింత బలపడుతున్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత సమస్యలు, పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియపై వచ్చిన అభ్యంతరాలు కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని విమర్శించారు. ఎన్ఐఆర్ ప్రక్రియను ప్రస్తావిస్తూ.. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తమ వాదనలకు బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా మరోసారి అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఇండియా కూటమి ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులను తరలించేందుకు రైళ్లు అందించకపోవడం వెనుక కుట్ర ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి కార్యాలయాల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానే రైళ్లను నిరాకరించారని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఆయన సమావేశంలో ఆధారాలను వెల్లడించలేదు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీకి తరలించి ర్యాలీని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని చూసి బీజేపీ నేతలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనపై కూడా మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. ఆయన పర్యటన వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కేంద్రం నుంచి ఎలాంటి సహకారం అందుతుందో స్పష్టం చేయాలని కోరారు.

ఎల్‌నినో ప్రభావం, ప్రకృతి విపత్తుల అంశాలపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేస్తున్న వ్యాఖ్యలను మహేశ్‌కుమార్ గౌడ్ తప్పుబట్టారు. బటన్ నొక్కితే ఎల్‌నినో వస్తుందని హరీశ్‌రావు భావిస్తున్నారా? అంటూ విమర్శించారు. సిద్దిపేట ప్రజలు ఆయన వ్యాఖ్యలను చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. గతంలో కరోనా సమయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, విపత్తుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

మాజీ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలపై వచ్చే విమర్శలు, వివాదాల విషయంలో పార్టీ తగిన విధంగా స్పందిస్తుందని తెలిపారు. అనిరుధ్ నిధులకు సంబంధించిన అంశాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ పర్యవేక్షిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో నిధుల కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు.

ఉక్రెయిన్ రైల్వే స్టేషన్‌పై డ్రోన్ దాడి..

13 మంది మృతి





న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: ఉక్రెయిన్‌లో ఓ రైల్వే స్టేషన్‌పై నేడు ఉదయం జరిగిన డ్రోన్ దాడిలో 13 మంది మరణించారు. ఐదుగురు గాయపడ్డారు. డినిప్రోపెట్రోవస్క్ ప్రాంతంలోని డినిప్రో రైల్వే స్టేషన్‌పై ఈ దాడి జరిగింది. ప్లాట్‌ఫాం వద్ద ఓ రైలు ఆగి ఉన్న సమయంలో ఈ డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. పౌర మౌలికవసతులపై దాడులు పెరుగుతున్న తీరుకు ఇది నిదర్శనమని నగర మేయర్ బోరిస్ ఫిలాటోవ్ అన్నారు. దాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు.

బుధవారం రాత్రి తమ భూభాగం వైపు వచ్చిన 600 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని రష్యా రాజధాని మాస్కో నగర మేయర్ సెర్గీ సొబ్యానిన్ పేర్కొన్నారు. అధిక శాతం డ్రోన్స్‌ను మాం ్గమధ్యంలోనే కూల్చేశామని చెప్పారు. తమ భూభాగంలో పలు డ్రోన్ దాడులు జరిగాయని ఉక్రెయిన్ అధికారులు కూడా తెలిపారు.

ఇటీవల కాలంలో రష్యా, ఉక్రెయిన్‌లకు డ్రోన్స్ ప్రధాన ఆయుధంగా మారిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నెలలో ఉక్రెయిన్ ఓ రోజు ఏకంగా 1,600 డ్రోన్లను మాస్కో ప్రాంతం వైపు ప్రయోగించింది.

యుద్ధం మొదలైన నాటి నుంచీ ఒక్క రోజులో అన్ని డ్రోన్స్ ప్రయోగించడం అదే తొలిసారని మేయర్ సొబ్యానిన్ పేర్కొన్నారు.

యూఎస్ చొరవ కారణంగా వచ్చే నెలలో రష్యా, ఉక్రెయిన్ శాంతిచర్చలను పునఃప్రారంభించ నున్నాయి. ఈ నేపథ్యంలో దాడులు కొనసాగుతుండటంపై ఉక్రెయిన్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

నీట మునిగిన పంటలు.. ఏరియల్ వ్యూ ద్వారా చంద్రబాబు పరిశీలన

అమరావతి, అక్టోబర్ 29: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఏరియల్ వ్యూ ద్వారా పంట నష్టాన్ని పరిశీలించారు. అమరావతి నుంచి కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరు వెళ్లే మార్గంలో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో తుఫాన్ ప్రభావాన్ని సమీక్షించారు. నీట మునిగిన వరి పొలాలు, దెబ్బతిన్న అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను పరిశీలించారు.

నిమ్మకూరు, పామర్రు, బంటుమిల్లి ప్రాంతాల్లో పంటలకు జరిగిన నష్టాన్ని సీఎం పరిశీలించారు. అలాగే నరసాపురం, పాలకొల్లు, అమలాపురం ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలు, తోటలు, ఆక్వా చెరువుల పరిస్థితిని ఏరియల్ వ్యూ ద్వారా గమనించారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అధికారులు చంద్రబాబుకు వివరించారు. నీట మునిగిన వరి పొలాలు, దెబ్బతిన్న అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువుల పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై అధికారులు వివరాలు అందించారు.

సోంపేట మండలంలో భారీ వర్షాల బీభత్సం

ప్రధాన రహదారిపై ఉధృతంగా వరద ప్రవాహం..
అప్రమత్తమైన పోలీసులు
నీట మునిగిన వరి పంటలు
మహేంద్ర తనయ నది ఉధృతితో రైతుల్లో ఆందోళన

అమరావతి, అక్టోబర్ 29: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సోంపేట మండలంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. బారువ నుంచి సోంపేట వెళ్లే ప్రధాన రహదారిపై కంఠ ప్రాంతం వద్ద ఉన్న బీల ప్రాంతం పూర్తిగా నీట మునిగింది. దీంతో ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద ప్రవాహం అధికంగా ఉండటంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. బస్సులు, ఇతర వాహనాలు ఆ ప్రాంతం గుండా వెళ్లకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. భారీగా నీరు ప్రవహిస్తున్న రహదారిపై కొంతమంది యువకులు వాహనాలతో హల్‌చల్ చేయడంతో పోలీసులు వారిని మందలించారు. వరద ప్రవాహం తగ్గే వరకు ఆ మార్గంలో రాకపోకలను నియంత్రిస్తూ సోంపేట, బారువ పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.



కంఠ ప్రాంతంలో వరి పంటలు పూర్తిగా నీట మునిగాయి. గతంలో కురిసిన వర్షాలకే పంట పొలాలు నీట మునిగి రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి. అశోక్‌బాబు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంట పొలాలను పరిశీలించి, పంట నష్టాన్ని నమోదు చేయించారు. తాజాగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తురక శాసనం గ్రామ సమీపంలో మహేంద్ర తనయ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నదికి ఇరువైపులా ఉన్న మామిడి, జీడి, కొబ్బరి తోటల్లోని చెట్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోతుండటంతో ఆయా తోటల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన పంటలు, తోటలకు నష్టం వాటిల్లుతుండటంతో తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వలాసపురం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణతో పాటు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై మోకాళ్ల లోతు వరకు వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో పాములు, విషపురుగులు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, వరద నీరు ప్రవహించే రహదారుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తగిన పరిహారం అందించాలని, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

సోంపేట పట్టణంలోని మంగళ వీధిలో భారీ వర్షాలకు మూడు మట్టి ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సోంపేట రెవెన్యూ నిబ్బంది ఆయా ఇళ్లను పరిశీలించి, నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్లు తహసీల్దార్ అప్పలస్వామి తెలిపారు.

దిమాగీ నక్సల్స్ అంటే తెలియదు.. సమాచారం లేదు: కేంద్రం హోంశాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: దేశంలో నక్సలిజం అంతం అవుతోందని, కానీ దిమాగీ నక్సల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని గత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ హెచ్చరించిన విషయం తెలిసిందే. దిమాగీ నక్సల్ అన్న పదాన్ని ఆయన వాడిన తీరుపై విమర్శలు వచ్చాయి. అయితే ఇంతకీ దిమాగీ నక్సల్స్ అంటే ఏంటో ఎవరూ స్పష్టంగా చెప్పలేదు. రాజకీయ దుమారం రేపిన ఆ పదంపై.. ఓ వ్యక్తి ఆర్టీఐ చట్టం కింద కేంద్ర హోంశాఖను ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారిక కేటగిరీలో దిమాగీ నక్సల్స్ ఉన్నారా, ఒకవేళ ఉంటే వాళ్లు ఎవరో చెప్పాలని ఆర్టీఐ ద్వారా నిలదీశారు. దిమాగీ నక్సల్ వ్యక్తులను గుర్తించడం ఎలా అని ఆర్టీఐలో అడిగారు. 2026 ఆగస్టు 29వ తేదీన 06945 రిజిస్ట్రేషన్ నెంబర్‌తో కేంద్ర హోంశాఖ వద్ద ఆర్టీఐ దరఖాస్తు చేశారు. దీనికి కేంద్ర హోంశాఖలోని వామపక్ష తీవ్రవాద డివిజన్‌కు చెందిన సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ స్పందించారు. సెప్టెంబర్ 30వ తేదీన సీపీఐఓ రియాక్ట్ అవుతూ.. తమ వద్ద దిమాగీ నక్సల్‌కు చెందిన సమాచారం లేదన్నారు. సంబంధిత అధికారి ముందు 30 రోజుల్లోగా ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 19(1) కింద దరఖాస్తు చేసుకోవాలని సీపీఐఓ కోరింది.

దిమాగీ నక్సల్ అన్నమాటకు ప్రభుత్వం వద్ద నిర్వచనం లేదు. దిమాగీ నక్సల్స్‌కు చెందిన డేటాబేస్ కూడా లేదు. దిమాగీ నక్సల్స్ ఉన్నట్లు ప్రభుత్వం వద్ద ఎటువంటి ఆధారాలు లేవని హోంశాఖ చెప్పింది. ఆగస్టు 15వ తేదీ ప్రసంగంలో ప్రధాని మోదీ ఆ మాటను వాడడం పట్ల వివాదం చెలరేగింది. సాయుధ నక్సలిజం తుది దశకు చేరుకున్నదని, కానీ నక్సల్ మైండ్‌సెట్ ఉన్నవారిని గుర్తించి, వేరు చేయాలని ప్రధాని తన ప్రసంగంలో తెలిపారు. దిమాగీ నక్సల్స్ పదానికి అర్థం ఏంటి, దాని పరిధి ఏందన్న దానిపై విపక్షం స్పందించలేదు. దిమాగీ నక్సల్ అని పిలుచుకోవడానికి గర్వపడుతున్నట్లు కాంగ్రెస్ నేత పీ చిదంబరం అన్నారు. మావోలకు మద్దతు ఇచ్చేవారిని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారిని, వేర్పాటువాదులను ప్రోత్సహించేవారిని ఉద్దేశించి ప్రధాని ఆ వ్యాఖ్యలు చేసినట్లు పార్లమెంటరీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

దిమాగీ నక్సల్స్ కేటగిరీ కింద ఎంత మందిని గుర్తించారో చెప్పాలని ఆర్టీఐ అప్లికేషన్‌లో కోరారు. రాష్ట్రాల వారీగా ఎంత మంది దిమాగీ నక్సల్స్ ఉన్నారో వెల్లడించాలని అడిగారు. ఏ ఆధారంగా నక్సల్స్‌ను క్లాసిఫై చేసినట్లు ప్రశ్నించారు. ఓ వ్యక్తిని దిమాగీ నక్సల్‌గా గుర్తించేందుకు కావాల్సిన చట్టపరమైన , పరిపాలనా పరమైన అంశాలు ఏంటని అడిగారు. మార్గదర్శకాలు, సర్క్యూలర్లు, ఎస్ఓపీలు, రిపోర్టులు ఉంటే ఇవ్వాలని ఆర్టీఐ ప్రశ్నించింది. దిమాగీ నక్సల్స్ పేరిట గత అయిదేళ్లలో అరెస్టు అయినవారు, ఛార్జీషీట్లు ఉన్నవారి పేర్లను ఇవ్వాలని ఆర్టీఐలో కోరారు.

రంగారెడ్డి జిల్లాలో విషాదం.. ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్.. యువకుడి మృతి

రంగారెడ్డి, అక్టోబర్ 29: నగరంలోని మహేశ్వరం పరిధి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పో యాడు. విప్రో కంపెనీ సమీప లో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఈ ఘటనలో కేసీ తండాకు చెందిన రాహుల్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అతడి బంధువులు తీవ్ర ఆవేదన కు గురయ్యారు. అనంతరం మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న ఎస్సై ధనుంజయ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతిపై బంధువులు ఆందోళన వ్యక్తం చేయడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ రచయితల సంఘం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో..

పన్నెండేండ్ల సభలు

వర్తమాన సాహిత్యం - తెలంగాణ సంభాషణ

1 నవంబర్ 2026 ఆదివారం
ఉ॥ 10 గంటల నుంచి సా॥ 5 గంటల వరకు
వేదిక: రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్

ప్రారంభ సభ

సభాధ్యక్షులు: డా॥ నాళేశ్వరం శంకరం అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
కీలకోపన్యాసం: డా॥ కె. శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు
అతిథులు: డా॥ నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత
దేశపతి శ్రీనివాస్ ఎమ్మెల్సీ
డా॥ ఏనుగు నరసింహారెడ్డి ఐ.పి.ఎస్. డైరెక్టర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
జి. దేవీ ప్రసాద్ పూర్వ అధ్యక్షులు, టి.ఎస్.జి.ఓ.
విరాహత్ అలీ అధ్యక్షులు, టి.యు.డబ్ల్యు.జె.
బైస దేవదాసు ఎడిటర్, నేటి నిజం
కార్యదర్శి నివేదిక: డా. వి. శంకర్ ప్రధాన కార్యదర్శి, తెరసం

భోజన విరామం
1.00 ని॥ల నుండి 2.00

మధ్యాహ్నం సదస్సు 2 గంటలకు

సభాధ్యక్షులు: డా. బెల్లంకొండ సంపత్ కుమార్ ప్రధాన కార్యదర్శి, తెరసం జంట నగరాలు
వక్తలు: ఎన్. వేణు గోపాల్ ఎడిటర్, వీక్షణం
ఆచార్య బన్న అయిలయ్య ప్రొఫెసర్ (ఏ), కాకతీయ విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథి: డా॥ నామోజు బాలాచారి కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి
ఆప్తవాక్యం: కొండపల్లి నీహారిణి రచయిత్రి

కవి సమ్మేళనం సా॥ 4 గంటలకు

సభాధ్యక్షులు: కందుకూరి శ్రీరాములు అధ్యక్షులు, తెరసం జంట నగరాలు
ఆత్మీయ అతిథులు: డా. తూర్పు మల్లారెడ్డి రచయిత, పరిశోధకుడు
డా. వి. జయప్రకాశ్ తెలుగు భాషా చైతన్య సమితి

పాల్గొను కవులు

కందాళై రాఘవాచార్య, పొట్లపల్లి శ్రీనివాస రావు, శ్రీరామోజు హరగోపాల్, డా. చెమన్, దాసరాజు రామారావు, రూప్ కుమార్ డబ్బీకార్, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, గద్దం సులోచన, మోతుకూరి అశోక్ కుమార్, పప్పుల రాజిరెడ్డి, సి.పాచ్. ప్రకాశ్, ఘనపురం దేవేందర్, సి.పాచ్. ఉషారాణి, వాసరచెట్ల జయంతి, ధూళిపాల అరుణ, యరకల యాదయ్య, బిల్లా మహేందర్, దేవనపల్లి వీణావాణి, వాణి దేవులపల్లి, దాసరి మోహన్, ఎం. కవిత, ఎం.డి. అహ్మద్, ఎం. రాజశేఖర్, వేణుశ్రీ, గుండెల్లి ఇస్తారి, డా. పాపరెడ్డి రంగయ్య, కె. నవీన్ కుమార్, నరేశ్ చారి, డా. పాన్నాల బాలయ్య, గంభీరావుపేట యాదగిరి, డా. సిద్ధెంకి యాదగిరి, డా. తైదల అంజయ్య, డా. కాసర్ల నరేశ్ రావు, దొమ్మాట శంకర్ ప్రసాద్, కార్తీకరాజు, పానుగంటి రామమూర్తి, డా. జీడి రమేశ్, రుద్రంగి రమేశ్, సుప్పని సత్యనారాయణ, క్రాంతి కుమార్, నరాల సుధాకర్, నల్లగొండ రమేశ్, ఉప్పల పద్మ, గుత్త ప్రసాద్, గొర్రె అనిల్ కుమార్, పట్లోళ్ల బక్కారెడ్డి.

సాహితీ మిత్రులందరికీ సాదర ఆహ్వానం

ఆదాయం కన్న పొదుపు మిన్న !

(30/31 అక్టోబర్ "ప్రపంచ పొదుపు దినోత్సవం" సందర్భంగా)

రెక్కాడితే డొక్క నిండని అత్యాధునిక అకాలాలు. యువత నిరుద్యోగ బతుకు బహు వెతలు. నిరుపేదల అనంత ఆకలి పోరాటాలు. నైపుణ్య చేతులకే పరిమితమైన పనులు, ఆదాయాలు. దినసరి కూలీ రేట్ల పతనాలు. ఆదాయం బహు పలుచన, కోరికలు ఆకాశాన. చుట్టూ సమస్యల విష వలయాలు. రేపటికి లేదు భరోసా. నేడు పని దొరుకుతుందన్న ఆశలు కరువు. ఇన్ని సంక్షోభాల నడుమ డిజిటల్ యువత తమ కుటుంబ స్థాయిని మరిచి, విచ్చలవిడిగా, అనాలోచితంగా, విచక్షణారహితంగా ధనాన్ని నీళ్ల వలె ఖర్చు చేయడం చూస్తున్నాం. ఆదాయానికి, ఖర్చుకు సంబంధం లేకుండా పోతున్నది. నేటి ఆదాయం రేపటి విపత్తుల్లో ఆదుకుంటుందన్న ఇంగితం మరిచారు యువజనులు. ఆర్థిక క్రమశిక్షణ లోపించి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతూ, అశాంతి నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. రాబడి కన్న ఖర్చులు అధికం అవుతున్నాయి. ఎంత సంపాదిస్తున్నామనేది ముఖ్యం కాదని, ఎంత ఆదా లేదా పొదుపు చేస్తున్నామనేది ప్రధానమని తెలుసుకోని యువత నేడు ఆర్థిక నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. రేపటి ఆపదలు చెప్పి రావు. ఆపద వచ్చినపుడు బ్యాంకు బ్యాలెన్స్ ఖాళీగా ఉంటుంది. ఇలాంటి ఆర్థిక సంకట స్థితికి కారణం నేటి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో పొదుపు ప్రాధాన్యం తెలియకపోవడమే అని నిర్ధారించాల్సిన సమయం ఆసన్నమైంది.

చిన్నతనం నుంచే పొదుపు పాఠాలు నేర్పిద్దాం :

నేటి విద్యా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు పాఠాలు చెప్పడానికి అవకాశం లేకుండా పోయింది. ఎంత ఖర్చు పెడితే అంత గౌరవం పెరుగుతుందనే దురభిప్రాయంలో యువత కొట్టుమిట్టాడుతోంది. చిన్నపాటి నుంచే పిల్లల్లో పొదుపు పట్ల అవగాహన కల్పించాలి. పొదుపుకు, పిసినారితనానికి వ్యత్యాసం నేర్పాలి. సంపాదించిన నెలసరి వేతనంతో కొంత మేరకు పొదుపు చేయడం కనీస కర్తవ్యమని నేర్పుకోవాలి. మొక్కై వంగనిదే, మానై వంగదు కదా. లేత మనసుల్లో ఆర్థిక అక్షరాస్యత బీజాలు నాటాలి. చిన్నతనంలో పొదుపు పాఠాలు నేర్పిన పిల్లలు రేపటి కుంబానికి సుఖ సంతోషాలను అందించగలడని తెలుసుకోవాలి.

ప్రపంచ పొదుపు దినోత్సవం-2026 ఇతివృత్తం:

ప్రపంచవ్యాప్తంగా పొదుపు ప్రాధాన్యాన్ని అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 31 అక్టోబర్ రోజున " ప్రపంచ పొదుపు దినోత్సవం (వరల్డ్ థ్రిఫ్ట్ లేదా సేవింగ్స్ డే)" పాటించడం 1925 నుంచి ఆనవాయితీగా వస్తున్నది. భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 31 అక్టోబర్ 1984 రోజు మరణించడంతో, 1985 నుంచి ప్రపంచ పొదుపు దినాన్ని భారత ప్రభుత్వం 30 అక్టోబర్ రోజున నిర్వహించడం కొనసాగుతున్నది. 2026 ప్రపంచ పొదుపు దినోత్సవం ఇతివృత్తంగా "ఏఐ సలహాలు, మానవుడి నిర్ణయాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది.

కనీస అవసరాలకు, విలాసాలకు వ్యత్యాసం నేర్పాలి :

నేటి డిజిటల్ యువత ఉద్యోగాలు చేస్తూ పరిమిత వేతనాలను పొందుతున్నారు. తాము పొందిన వేతనాలతో కుటుంబాలను సజావుగా నడపడం లేదు. ప్రాధాన్యాలు మరిచి పోతున్నారు. విలాసాలు కూడా కనీస అవసరాలు అనుకుంటున్నారు. డబ్బు చేతిలో ఉన్నపుడు చేతులకు ఎముకలు లేవన్నట్లు అనాలోచితంగా ఖర్చు చేస్తున్నారు. ధనం ఉన్నపుడు ఎగిరి పడడంతో పాటు లేనపుడు అప్పులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. విలాసాలకు, కనీస అవసరాలకు వ్యత్యాసాలు మరిచి పోతున్నారు. ఎంత సంపాదించిన నెలలోని తొలి వారంలోనే ఖర్చు పెడుతున్నారు. రేపటి అనుకోని ఆపదలను తట్టుకోవడానికి పొదుపు ధనం వినియోగపడుతుందనే కనీస అవగాహన కోల్పోతున్నారు. నేటి విద్యాలయాలు మార్కులు, ర్యాంకుల పాఠాలు నేర్పుతున్నారు. ఉద్యోగాలు పొందడానికి అవసర విద్యను బోధిస్తున్నారు. సంపాదించిన ధనాన్ని పొదుపుగా వాడుకోవడాన్ని నేర్పే విద్య కరువైయ్యింది. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకోవడం నేర్పాలి. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దు కోవడం బోధించాలి. ప్రమాదాలు తెప్పి రావని, అనారోగ్యాలు అడిగి రావని తెలుసుకోవాలి. అనుకోని విపత్తుల్లో ఆదా చేసిన డబ్బు ఆదుకుంటుందనే ఇంగితం మరిచాం.

విద్యా విధానంలో ఆర్థిక అక్షరాస్యత పాఠాలు చేర్చాలి :

చిన్నతనం నుంచే పాకెట మనీని దాచుకోవడం నేర్పించాలి. తొలి దశలో గల్ల గురిగిలో చిల్లర డబ్బుల్ని దాచుకోవడం నేర్పాలి. పిల్లలతో పాటు యువతకు డబ్బు ప్రాధాన్యాన్ని, ఖర్చు చేసే పద్ధతులను, పొదుపు చేయవలసిన అవసరాన్ని బోధించాలి. తమ బ్యాంక్‌లో పొదుపు ధనాన్ని దాచుకోవడం బోధించాలి. ప్రతి నెల వేతనంలో కొంత శాతాన్ని విధిగా పొదుపు చేయడం నేర్చుకోవాలి. మన అలవాట్లకు, వ్యయానికి సమీప సంబంధం ఉందని తెలపాలి. నేటి పొదుపు రేపటి భరోసా కావాలి. వృత్తిలో ఎదగడం, కుటుంబంలో శాంతి నెలకొనడం, పిల్లల చదువులు, గృహ నిర్మాణం, వాహనాల నిర్వహణ, పిల్లల పెళ్లిళ్లు, అనుకోని ఖర్చులు లాంటివని మన ఆర్థిక క్రమశిక్షణతో ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉంటాయని మరువరాదు. తెలియక పోవడం పొరపాటు కాకపోవచ్చని, తెలుసుకోకపోవడం నేర సమానమని తెలుసు కోవాలి. ఆర్థిక క్రమశిక్షణ లోపించిన కుటుంబాల్లో మానసిన ఒత్తిడి, అనారోగ్యాలు, అశాంతి, గొడవలు, పిల్లల పెంపకంలో ఇబ్బందులు, భవిష్యత్తు పట్ల అనిశ్చితి లాంటివని వెంటాడుతుంటాయి. నేటి విద్యావిధానంలో పాఠ్యాంశాలు, నైపుణ్యాలు, మానవీయ విలువలు, మంచి అలవాట్లు, కంప్యూటర్ అక్షరాస్యత లాంటి అంశాలతో పాటు ఆర్థిక అక్షరాస్యతను చిన్నతనం నుంచే కూడా విధిగా బోధించాలి.

సకల విలువలను నేర్పే కేంద్రాలుగా తరగతి గదులు మారాలి. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి ఆదాయమే రేపటి ప్రమాదాలకు చికిత్స అని, నేటి పొదుపు చేసిన ధనమేరా రేపటి కుటుంబ సంతోషాలకు పునాది అని తెలుసుకుందాం. పొదుపు మంత్ర మహత్యాన్ని చిన్నారుల మనస్సుల్లో ముద్రిద్దాం.



-మధుపాళీ
9949700037

నో యువర్ మెడిసిన్ యాప్‌లో నమోదయిన అయిదు లక్షలకు పైగా శోధనలు: కేంద్ర క్రీడల మంత్రి డాక్టర్ మాండవీయ

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: క్రీడల్లో డోపింగ్ నిరోధానికి యునెస్కో అంతర్జాతీయ ఒప్పం దం కింద న్యూఢిల్లీలో జరిగిన కాప్?10 బ్యూరో మూడో అధికారిక సమావేశానికి, అలాగే 2026?27 సంవత్స రానికి సంబంధించి నిధుల ఆమోద కమిటీ నాలుగో అధికా రిక సమావేశానికి కేంద్ర యువజ న వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీ య అధ్యక్షత వహించారు.

అవకతవకలు లేని క్రీడల పట్ల భారత్ నిబద్ధతతో వ్యవహ రిస్తుందని బ్యూరోకు డాక్టర్ మాండవీయ తెలియజేశారు. "నిజాయతీతో కూడిన క్రీడానైపు ణ్యం ఉండాలని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ప్రతి క్రీడాకారుడికీ పోటీపడేందుకు సమాన అవకా శం దక్కాలి. కేవలం ప్రతిభ, సాధన, శ్రమపైనే విజయం ఆధారపడి ఉండాలి. అంతేకానీ నిషేధిత పదార్థాలు లేదా అక్రమ పద్ధతులపై కాదు. అవకతవకలు లేని నిజాయతీతో కూడిన క్రీడల ను ప్రోత్సహించాలని, డోపింగ్‌ను ఏ మాత్రం ఉపేక్షించకూడదని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరచూ చెబుతుంటారు" అని ఆయన తెలియజేశారు.

జాతీయ డోపింగ్ నిరోధక చట్టం?2022, 2025లో ఈ చట్టానికి చేసిన సవరణ ద్వారా దేశంలో డోపింగ్ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసిన తీరును కేంద్ర క్రీడల శాఖ మంత్రి వివరించారు. "జాతీయ డోపింగ్ నిరోధక చట్టం?2022, 2025 లో ఈ చట్టానికి చేపట్టిన సవరణ 2026 జులైలో అమల్లోకి వచ్చా యి. వీటి ద్వారా చట్టపరమైన, సంస్థాగత వ్యవస్థలను భారత్ మరింత బలోపేతం చేసుకుంది" అని డాక్టర్ మాండవీయ తెలిపా రు. "తదువరి పార్లమెంట్ సమావేశాల్లో మరో సవరణను కూడా తీసుకురాబోతున్నాం. కోచ్‌లు, ఈ రంగంలోని ఇతర భాగస్వాములు పాల్పడే ఉ ల్లంఘనలను మరింత సమర్థంగా ఎదుర్కోవడానికి నేర నిబంధన లను ప్రవేశపెట్టడమే మా లక్ష్యం" అని ఆయన చెప్పారు.

డోపింగ్‌ను ఎదుర్కోవడానికి, నిషేధిత పదార్థాల గురించి తన క్రీడాకారులకు సమాచారం అంది ంచడానికి భారతదేశం ఇప్పటికే తీసుకున్న చర్యల గురించి కేంద్ర క్రీడల మంత్రి వివరించారు.

"2025-26 కాలంలో 7,000కు పైగా పరీక్షలను భారత జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ నిర్వహించింది. రిస్క్ ఆధారిత పరీక్షలు, నిఘా సమాచారంతో కూడిన దర్యాప్తు లపై దృష్టి సారించింది. అలాగే 350కి పైగా అవగాహన సదస్సు లను చేపట్టి 27,000 మందికి చేరువైంది" అని డాక్టర్ మాండ వీయ వెల్లడించారు. "ఔషధాల వినియోగానికి సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకొనేలా సహక రిస్తున్న నో యువర్ మెడిసిన్ మొబైల్ యాప్‌లో ఇప్పటివరకు అయిదు లక్షలకు పైగా శోధనలు నమోదయ్యాయి" అని ఆయన వివరించారు.

భారత్‌లోని తరగతి గదుల్లో 'స్పోర్ట్ వ్యాల్యూస్ ఇన్ ఎవ్రీ క్లాస్‌రూమ్ టూల్‌కిట్'ను ప్రవేశపె ట్ట డానికి యువజన వ్యవహా రాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, యున స్కోల మధ్య త్వరలో కుదరనున్న అవగాహన ఒప్పందం గురించి డాక్టర్ మాండవీయ ప్రస్తావిం చారు. తరగతి గదుల్లోనే క్రీడా విలువలు, నైతికత, నిజాయతీని పెంపొందిస్తూ లక్షలాది మంది విద్యార్థులకు చేరువ కావడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం.

డోపింగ్‌పై పోరాటంలో అంతర్జాతీయ సహకారాన్ని ముం దుకు తీసుకెళ్లడం, ఈ ఒప్పం దాన్ని మరింత సమర్థంగా అమ లు చేయడమే ఈ సమావే శం ప్రధానోద్దేశం. ప్రపంచ డోపింగ్ నిరోధక వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగాల పాత్ర, బాధ్యత లను వివరించే విధాన పత్రంపై చర్చలు దృష్టి సారిం చాయి.

అలాగే జాతీయ నిబంధనల అమలు వేదిక ద్వారా సభ్య దేశాలతో సమన్వయం చేసుకుం టూ, డోపింగ్ నిరోధక అవగా హన సామర్థ్యాన్ని, పరిశోధనలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. నిధుల సమీకరణ, 2026-2031 కాలానికి నిధుల కార్యాచరణ వ్యూహం, నిబం ధనల పాటింపు, దృఢమైన ప్రవంచ డోపింగ్ నిరోధక వ్యవస్థకు తోడ్పడేలా సామర్థ్యాల పెంపు తదితర అంశాలు కూడా ఈ సమావేశ అజెండాలో భాగం గా ఉన్నాయి.

ప్రారంభ సమావేశంలో అజర్‌బైజాన్ రిపబ్లిక్ యువజన, క్రీడల మంత్రి, కాప్?10 బ్యూరో ఛైర్‌పర్సన్ ఫరీద్ గయిబోవ్, క్రీడల్లో డోపింగ్ నిర్మూలన నిధుల ఆమోద కమిటీ ఛైర్‌పర్సన్ లూక్ మెక్‌కాన్, భారత ప్రభుత్వ క్రీడల శాఖ కార్యదర్శి, కాప్?10 బ్యూరో వైస్ ఛైర్‌పర్సన్ హరి రంజన్ రావు, యునెస్కో సామాజిక విధానాలు, సమ్మిళిత విభాగ డైరెక్టర్ గుస్తావో మెరినో పాల్గొన్నారు. వీరితో పాటు జాంబియా, స్పెయిన్, రష్యన్ ఫెడరేషన్‌లకు చెందిన కాప్?10 బ్యూరో, నిధుల ఆమోద కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు.

గ్రూప్-ఎఐ ఉపాధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న భారత్‌కు అంతర్జాతీయ క్రీడా పాలనా వ్యవహారాల్లో ఉన్న క్రియాశీలక భాగస్వామ్యాన్ని ఈ సంయుక్త సమావేశం స్పష్టం చేస్తుంది. నైతిక ప్రమాణాలతో కూడిన క్రీడా విధానాలను ప్రోత్సహించడం, క్రీడల్లో డోపింగ్ నిరోధానికి యునెస్కో అంతర్జాతీయ ఒప్పం దం లాంటి అంతర్జాతీయ వ్యవస్థలకు పూర్తి స్థాయిలో సహకరించడంలో దేశ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

క్రీడా దౌత్యాన్ని, యువజనాభివృద్ధిని ముందుకు తీసుకుపోవడంలో భారత్-న్యూజిలాండ్ రగ్బీ సిరీస్ పాత్రను ప్రస్తావించిన కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే



న్యూఢిల్లీ, అక్టోబర్ 29: 'భారత్-న్యూజిలాండ్ యూ20 రగ్బీ సిరీస్'కు ఉన్న ప్రాధాన్యాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే వివరించారు. క్రీడా దౌత్యాన్ని బలోపేతం చేయడం, యువ క్రీడాకారులకు అంతర్జాతీయ అనుభవాన్ని అందించడం, క్రీడాభివృద్ధిలో సహకారాన్ని పెంపొందింపచేయడంలో ఈ సిరీస్‌కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి అన్నారు. 'క్రీడా మాధ్యమం ద్వారా ఏకతకు 100 సంవత్సరాలు' కార్యక్రమంలో భాగంగా, బీహార్‌లోని రాజ్‌గీర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ సిరీస్ భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి శతాబ్ది కాలం పూర్తి అయిన సందర్భానికి ప్రతీకగా నిలిచింది.

'క్రీడా మాధ్యమం ద్వారా ఏకతకు 100 సంవత్సరాలు' కా ర్యక్రమంలో భాగంగా, బీహార్‌లోని రాజ్‌గీర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నేడు చరిత్రాత్మక 'భారత్-న్యూజిలాండ్ యూ20 రగ్బీ సిరీస్' ముగింపు ఘట్టం ఆవిష్కృ తమైంది. రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాల్లో ఒక కీలక విజయ ఘట్టానికి ఈ కార్యక్రమం ఓ ప్రతీకగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ సమ్రాట్ చౌధరీ, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే, బీహార్ ప్రభుత్వ క్రీడలు, యువజన వ్యవ హారాల శాఖ మంత్రి శ్రేయసీ సింగ్, భారత్‌లో న్యూజిలాండ్ తాత్కాలిక హై కమిషనరు శ్రీ మ్యాట్ ఆయర్స్, బీహార్ రగ్బీ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షు డు, బీహార్ విధాన మండలి సభ్యుడు శ్రీ సంజయ్ మయూ ఖ్‌తో పాటు రగ్బీ ఇండియా అధ్య క్షుడు శ్రీ రాహుల్ బోస్ పాలొ న్నారు.

'క్రీడా మాధ్యమం ద్వారా ఏకతకు 100 సంవత్సరాలు' కార్యక్రమంలో భాగంగా ఈ సిరీస్‌ను నిర్వహించారు. క్రీడలు భారత అంతర్జాతీయ సంబంధా లతో పాటు సాంస్కృతిక అనుబం ధాన్ని బలపరచడంలో ఎలా కీలక పాత్రను పోషించగలవో ఈ కార్యక్రమం చాటింది. భారత్, న్యూజిలాండ్ యువ క్రీడాకారులను ఒక చోటుకు తీసుకు వచ్చి, ఆటల తాలూకు 'సాఫ్ట్ పవర్' ఒక సాధికార మాధ్యమం రూపంలో ఎలా పని చేస్తుందో ఈ కార్యక్రమం రుజువు చేసింది. రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనను, మైత్రిని, దీర్ఘకాలిక సహకారాన్ని ఆటలు పెంపొందింపచేస్తాయి.

భారత్-న్యూజిలాండ్‌ల యూ 20 పురుషులు, మహిళల జట్లను ఒక చోటుకు తీసుకువచ్చిన ఈ సిరీస్.. రగ్బీ ద్వారా పరస్పరం నేర్చుకొనేందుకు, సాంస్కృతిక ఆదాన, ప్రదానాల రూపంలో అనునంధానమయ్యేందుకు యువ క్రీడాకారులకు ఓ అవకా శాన్ని అందించింది. ఈ కార్యక్ర మంలో భాగంగా సంయుక్త శిక్షణ సమావేశాలు, సాంస్కృతిక చర్చ లు, నాలుగు అత్యంత పోటీత త్వమున్న 'రగ్బీ సెవెన్స్' మ్యాచు లను నిర్వహించారు. వీటిలో చరిత్రలో మొదటి సారి రెండు 'మిక్స్‌డ్-టీమ్' మ్యాచులను కూడా నిర్వహించారు. వీటిలో రెండు దేశాలకు చెందిన జాతీయ స్థాయి క్రీడాకారులు కలిసి ఆడారు. దీంతో ఎంతో అద్భుత మైన, రోమాంచితమైన రగ్బీని చూసే అవకాశం లభించింది. క్రీడలు ఏ రకంగా సరిహద్దులను చెరిపివేయగలవనే దానికి దీని కన్నా మెరుగైన ఉదాహరణ మరేదీ ఉండబోదు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే మాట్లా డు తూ,"గౌర వనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత్ క్రీడల మాధ్యమం ద్వారా తన అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని నిరంతరాయంగా పటిష్టపరు చుకొంటోంది. క్రీడలను 'సాఫ్ట్ పవర్' స్థాయికి మించి ఒక సాధికార మాధ్యమంగా ప్రస్తుతం గుర్తిస్తున్నారు. క్రీడలు సరిహద్దు లను ఏ విధంగా అధిగమించి పరస్పర అవగాహనను పెంపొం దింపచేయగలవో, ఏకత, మైత్రీ భావనల ద్వారా వివిధ దేశాలను నంధానించగలవనే దానికి భారత్-న్యూజిలాండ్ యూ20 రగ్బీ సిరీస్ చాలా చక్కనైన ఉ దాహరణ. భారత్, న్యూజిలా ండ్‌ల మధ్య క్రీడా సంబంధాలకు 100 నంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల ఆటల్లో భాగస్వామ్యం ద్వైపాక్షిక సంబంధాలను ఎలా బలోపేతం చేయగలుగుతుందో, సాంస్కృతిక చర్చను ప్రోత్సహించ గలుగు తుందో, వేరు వేరు దేశాల యువత నడుమ చిరకాలిక నంబంధాలను ఏర్పరచగలుగుతుందో రుజువవుతోంది" అన్నారు.

బీహార్ ప్రభుత్వ క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రేయసీ సింగ్ మాట్లాడుతూ, "గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, గౌరవ బీహార్ ముఖ్యమంత్రి శ్రీ సమ్రాట్ చౌధరీ మార్గదర్శకత్వంలో క్రీడల విస్తారిత అనుబంధ వ్యవస్థను బలోపేతం చేయడానికి, యువ అథ్లెట్లకు మరిన్ని అవకాశాలను కల్పించడానికి బీహార్ కట్టుబడి ఉ ంది. ఈ ప్రత్యేక భారత్-న్యూజిలాండ్ రగ్బీ ఎక్స్‌చేంజ్‌కు అతిథ్యాన్నివ్వడం బీహార్‌కు గర్వకారణంగా ఉంది. ఆటలు ప్రజలను, సంస్కృతులను సన్నిహితం చేస్తాయి. ఈ సిరీస్ రెండు దేశాల యువ క్రీడాకారులకు వారి అనుభవాలను పరస్పరం పంచుకొనేందుకు, ఒకరి నుంచి మరొకరు విషయాలను నేర్చుకొనేందుకు, చిరకాలిక అనుబంధాలను ఏర్పరుచుకొనేందుకు అవకాశాలను ఇస్తుంది. దీంతో అంతర్జాతీయ క్రీడా సహకారం, సాంస్కృతిక అవగాహన ఇప్పటి కన్నా బలపడుతుంది" అన్నారు. రగ్బీ ఇండియా అధ్యక్షుడు శ్రీ రాహుల్ బోస్ మాట్లాడుతూ, "భారత్-న్యూజిలాండ్ యూ20 రగ్బీ సిరీస్ ఒక ఆటకు మించిన శక్తి కలది. మన దేశాల మధ్య క్రీడా నంబంధాలకు 100 నంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ యువ క్రీడా కారులను ఒక చోటుకు చేర్చడం రగ్బీకి ఉన్న గౌరవం, జట్టుస్ఫూర్తి, స్నేహం అనే విలువల ప్రత్యేక తను చాటిచెబుతున్నది. ఈ మార్పిడిలో చాలా ప్రధానమైన అంశం కూడా ఉంది. అదే.. 'మిక్స్‌డ్ టీముల' మధ్య జరిగిన ఆటలు. వీటిలో భారత్, న్యూజి లాండ్ క్రీడాకారులు ఒకరితో మరొకరు జతపడి, జట్టు సహ చరులుగా రూపొంది ఆటలలో పాల్గొన్నారు. రాజ్‌గీర్‌లో ఏర్పడిన ఈ అనుబంధం ఇక మీదట కూడా కొనసాగుతుందని, రగ్బీ ఇండియాకు, న్యూజిలాండ్ రగ్బీకి మధ్య సహకారం భవిష్యత్తులోనూ కొనసాగేందుకు ఒక బలమైన ఆధారాన్ని నెలకొల్పుతుందని ఆశిస్తున్నాం" అన్నారు.

న్యూజిలాండ్ నుంచి వచ్చిన ప్రతినిధి వర్గంలో యూ20 పురుషుల జట్టు 'తామ్ తోవా'తో పాటు, యూ20 మహిళల జట్టు 'హినే తోవా' కూడా ఉంది. ఈ రెండు జట్లలో 24 మంది యువ మావోరీ క్రీడాకారులు ఉన్నారు. వారి పర్యటన భారతీయ సంస్కృతిని గురించి తెలుసుకొనే, అవగాహనను ఏర్పరుచుకొనే అవకాశాన్ని క్రీడాకారులకు అందించింది. దీంతోపాటు, తమ నంప్రదాయాలను, దృష్టికోణాలను భారతీయ సహచరులతో కలిసి పంచుకొనే అవకాశాన్ని కూడా అందించింది.

ఈ సిరీస్ రగ్బీ ఇండియా, న్యూజిలాండ్ రగ్బీల మధ్య వృద్ధి చెందుతున్న నహకారాన్ని మరింత పెంపొందింపచేస్తోంది. రగ్బీ ఇండియా ఆధ్వర్యంలో న్యూజిలాండ్ రగ్బీకి చెందిన కోచింగ్ సభ్యులకు 2026 మే నెలలో భువనేశ్వర్.. కళింగ స్టేడియంలో ఆతిథ్యాన్ని ఇచ్చారు. దీనిలో 'కోచింగ్ అభివృద్ధి కార్యక్రమం'లో 35 మంది భారతీయ కోచులు పాలుపంచుకున్నారు. కోచింగ్ సామర్థ్యాలను పటిష్టపరచడంతో పాటు, భారత్‌లో రగ్బీ ఇంతింతై అన్నట్లు అభివృద్ధి చెందేలా నహకారాన్ని కూడా అందించాలన్నదే ఈ కార్యక్రమం ధ్యేయం.

భారత్, న్యూజిలాండ్ క్రీడానంబంధాల్లో 100 సంవత్సరాలను పూర్తి అయిన నందర్భంగా, ద్వైపాక్షిక నంబంధాలను బలోపేతం చేయడంలో, యువత మధ్య చిరకాలిక బంధాన్ని ఏర్పరచడంలో క్రీడలకు ఎంతటి శక్తి ఉందో రాజ్‌గీర్‌లో నిర్వహించిన ఈ సిరీస్ నిరూపిస్తోంది.

జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం 2026: నవంబర్ 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా గిరిజన ఆత్మగౌరవ వేడుకలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2026 నవంబర్ 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా 'జాతీయ గిరిజన ఆత్మగౌరవ పక్షోత్సవాన్ని' నిర్వహిస్తుంది. ఇది నవంబర్ 15న జరిగే 'జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్స వం'తో (జన్‌జాతీయ గౌరవ్ దివస్) ముగుస్తుంది. ఈ పక్షోత్సవాన్ని కేవలం ఒక స్మారక ఉత్సవంగా మాత్రమే కాకుండా మంత్రిత్వ శాఖ చేపడుతోన్న ప్రధాన సంక్షేమ పథకాలను వేగవంతం చేయడానికి, వాటి ఫలాలను చిట్టచివరి గిరిజన కుటుంబానికి అందించడానికి నిర్వహిస్తున్నారు. గిరిజన సమాజాలు, విద్యార్థులు, ప్రజల లో వివిధ ప్రభుత్వ పథకాలు, హక్కులపై అవగాహన పెంచడా నికి నిర్దేశించిన ఒక లక్ష్యిత, నమయ వరిమితి కలిగిన కార్యక్రమంగా ఇది ఉంటుంది.

గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2021లో నవంబర్ 15ను 'జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా' ప్రకటించింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని.. దేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక జీవనంలో గిరిజన నమాజాలకు ఉన్న శాశ్వత స్థానాన్ని ఇది గౌరవిస్తుంది. అప్పటి నుంచి జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం భారత దేశపు గిరిజనుల ఆత్మస్థైర్యం, సాంస్కృతిక వైవిధ్యాన్ని జరుపుకునే ఒక జాతీయ ఉ ద్యమంగా మారింది. ఇది పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జాతీయ గిరిజన గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటి పరివర్తనాత్మక పథకాలకు మరింత వేగాన్ని అందించింది. గత 5 సంవత్సరాల్లో ఈ ఆత్మగౌరవ దినోత్సవ వేడుకలు రాంచీ (2021), ఖుంటి (2022, 2023), జముయి (2024), దేడియాపాడాలలో (2025) ఘనంగా జరిగాయి.

2024-25లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని 'జాతీయ గిరిజన నంవత్సరం'గా నిర్వహించారు. ఈ సందర్భంగా 28కి పైగా జాతీయ స్థాయి కార్యక్రమాలు, 2 లక్షలకు పైగా కార్యకలాపాలు నిర్వహించగా 3.8 కోట్లకు పైగా ప్రజలు ఇందులో పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పాత్రను, జ్ఞానాన్ని, కళలను.. ప్రకృతితో వారికి ఉన్న సామరస్యాన్ని గుర్తిస్తూ చేసుకునేదే ఈ జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం.

ఈ సంవత్సరం (2026) జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం (జేజేజీడీ) వేడుకల్లో భాగంగా మంత్రిత్వ శాఖ ఈ 15 రోజులు వరుసగా జాతీయ స్థాయి కార్యక్రమాలను నిర్వహించనుంది. ప్రణాళికలో ఉన్న కార్యక్రమాలు:

నవంబర్ 12న ఏకలవ్య మోడల్ ఆవాస పాఠశాలలకు (ఈఎంఆర్ఎస్) చెందిన నుమారు 200 మంది విద్యార్థులు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతితో ముఖాముఖి మాట్లాడుతారు.నవంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో 'జాతీయ గిరిజన సాహితీ ఉత్సవాన్ని' నిర్వహిస్తారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన రచయితలు పాల్గొంటారు.

ఆదిలాబాద్ జిల్లాలో కొత్త డిప్యూటీ తహసీల్దార్లకు పోస్టింగ్‌లు!



ఆదిలాబాద్, అక్టోబర్ 29: ఉమ్మడి ఆదిలాబాద్: గ్రూప్-2 సర్వీస్ ద్వారా ఎంపికై, ప్రొబేషనరీ నాయబ్ తహసీల్దారులుగా శిక్షణ పూర్తి చేసుకున్న నూతన డిప్యూటీ తహసీల్దార్లకు గురువారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్మల్ జిల్లాలో ఏడాది పాటు రెవెన్యూ శాఖలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నలుగురు అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ క్రింది విధముగా ఆదేశాలు జారీ చేశారు. బుద్దేవార్ ముఖేష్ ఆదిలాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖలో పోస్టింగ్ ఇస్తూ, డిప్యూటేషన్‌పై ఉట్నూర్ తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు.

బిట్లింగు ఉదయ్ ఉట్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) విభాగంలో పోస్టింగ్ ఇస్తూ, జైనథ్ తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్‌గా డిప్యూటేషన్ కల్పించారు. అల్లూరి తేజశ్రీ ఆదిలాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో పోస్టింగ్ ఇస్తూ, ఖాళీగా ఉన్న బోరజ్ చెక్ పోస్ట్/మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. టి. అశోక్ కుమార్ఉ ట్నూర్ ట్రైబల్ వెల్ఫేర్ విభాగానికి ఓఎస్‌డీగా పోస్టింగ్ ఇస్తూ, బోథ్ తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు ఇచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ రాజార్షి షా అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. నిర్మల్ జిల్లాకు చెందిన మరో నలుగురు నాయబ్ తహసీల్దార్లు శిక్షణ పూర్తి చేసుకున్నప్పటికీ, వారు నిర్మల్ కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉంది

టోల్ ప్లాజాల సమీపంలో నివసించే జాతీయ రహదారి వినియోగదారుల కోసం రాయితీతో లోకల్ పాస్‌ను ప్రవేశపెట్టిన భారత ప్రభుత్వం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: జాతీయ రహదారులపై గల టోల్ ప్లాజాలకు సమీపంలో నివసించే ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు వీలుగా భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల పరిధిలో నివసించే అర్హులైన వాహనదారుల (సొంతంగా వాణిజ్యేతర వాహనాలు కలిగి ఉన్న వారు) కోసం కేంద్ర ప్రభుత్వం 'రాయితీపై లోకల్ పాస్' విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ నిబంధన 2026 నవంబర్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

టోల్ ప్లాజా ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ వార్షిక పాసుల కోసం ఫీజును నిర్ణయించారు. మున్సిపాలిటీ లేదా స్థానిక పట్టణ ప్రాంత పరిధికి వెలుపల ఉండే టోల్ ప్లాజాల కోసం ఈ పాసుల ఫీజును ఏడాదికి రూ. 1,500గా నిర్ణయించారు. మున్సిపాలిటీ లేదా పట్టణప్రాంత పరిధిలోని టోల్ ప్లాజాల కోసం ఈ పాసుల వార్షిక ఫీజు రూ. 3,000గా ఉంటుంది.

కొత్త నిబంధన ప్రకారం... ప్లాజాకు 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తూ, చెల్లుబాటయ్యే క్రియాశీల ఫాస్టాగ్ కలిగి ఉన్న అర్హతగల వాణిజ్యేతర వాహన యజమానులు వారి స్థానిక నిర్దిష్ట ప్లాజా గుండా ప్రయాణించడానికి ప్రస్తుతం ఉన్న నెలవారీ పాసును గానీ లేదా రాయితీతో కూడిన లోకల్ పాసును గానీ ఎంచుకోవచ్చు. ఈ పాస్ కేవలం ఆ ప్లాజాకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. దీనిని ఇతర ప్లాజాలకు బదిలీ చేయడానికి వీలుండదు.

క్లోజ్డ్ యూజర్-ఫ్రీ కలెక్షన్ సిస్టమ్ ఆధారంగా టోల్ ఫీజు వసూలు చేసే జాతీయ రహదారులు లేదా ఎక్స్‌ప్రెస్‌వేలపై రాయితీతో కూడిన ఈ లోకల్ పాస్ అందుబాటులో ఉండదు. ప్రయాణికుల ఉపయోగం కోసం సర్వీస్ రోడ్డు లేదా ప్రత్యామ్నాయ రహదారి అందుబాటులో ఉన్న చోటా దీనిని జారీ చేయరు.

అర్హత కలిగిన వాహనదారులకు వారి స్థానిక టోల్ ప్లాజాల వద్ద 01.11.2026 నుంచి 'వార్షిక లోకల్ పాస్' అందుబాటులో ఉంటుంది. 01.12.2026 నుంచి 'రాజ్‌మార్గ్‌యాత్ర' యాప్ ద్వారానూ వినియోగదారులు ఈ వార్షిక లోకల్ పాసులను పొందవచ్చు.

1956 జాతీయ రహదారుల చట్టం ద్వారా సంక్రమించిన అధికారాల కింద... జాతీయ రహదారుల రుసుము (ధరల నిర్ధారణ, వసూలు) (అయిదో సవరణ) నియమావళి-2026 ద్వారా ఈ సవరణను నోటిఫై చేశారు. ఈ ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సవరించవచ్చు. ఈ సవరణలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి.

దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా ఫాస్టాగ్‌లు జారీ చేసిన నేపథ్యంలో... టోల్ ప్లాజాల సమీపంలో నివసించే అర్హులైన నివాసితులకు ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా మార్చడానికి, స్థానిక నివాసితులకు రాకపోకల సౌలభ్యాన్ని మెరుగుపర్చడానికి ఒక ఎంపికను అందించడం ఈ కొత్త నిబంధన లక్ష్యం.

30న అఖిలపక్ష సమావేశం..

-ఆర్జీయూకేటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు



ఆదిలాబాద్, అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ఈ నెల 30న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్జీయూకేటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ కె. కృష్ణ ప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా గురువారం ఆర్జీయూకేటీ ప్రాంగణంలో సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకుల సేవలను యూజీసీ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఏడో వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ) సిఫార్సులతో పాటు యూజీసీ పే స్కేళ్లను అమలు చేయాలని కోరారు.

అఖిలపక్ష సమావేశానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎం. కోదండరాం, నెల్లికంటి సత్యం, శ్రీపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత తదితరులు హాజరుకానున్నట్లు డాక్టర్ కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వినోద్, శ్రీశైలం, డాక్టర్ ఎన్. విజయ్ కుమార్, జాకీర్, సతీష్ కుమార్, హరికృష్ణ, శ్రీకాంత్, చరణ్ రెడ్డి, తిలక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీహార్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన పారిశ్రామిక వివాదాల పరిష్కారం: దాదాపు రూ. 78 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు, 10,900 మందికి పైగా సిబ్బందికి లబ్ధి

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: బీహార్ గ్రామీణ బ్యాంకు, దాని ఉద్యోగ సంఘాల మధ్య తలెత్తిన రెండు పారిశ్రామిక వివాదాలు 2026 అక్టోబర్ 22, 23 తేదీల్లో సామరస్యపూర్వకంగా పరిష్కారమయ్యాయి. భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ పరిధిలోని చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయానికి చెందిన పాట్నా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) నిర్వహించిన రాజీ చర్చల ద్వారా ఈ పరిష్కారం లభించింది.

ఈ రాజీ ఒప్పందాల ద్వారా బీహార్ గ్రామీణ బ్యాంక్‌లోని 10,900 మందికి పైగా ఉద్యోగులకు సుమారు రూ.77.69 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయి. దీనిలో బీహార్ గ్రామీణ బ్యాంక్ వర్కర్స్ ఆర్గనైజేషన్ (బీజీబీడబ్ల్యూవో)తో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రతి ఏటా లభించే సుమారు రూ.9.02 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

పాట్నాలోని బీహార్ గ్రామీణ బ్యాంక్ అధికారులు, బ్యాంక్ యాజమాన్యానికి మధ్య 2026 అక్టోబర్ 22న కుదిరిన మొదటి రాజీ ఒప్పందం ద్వారా దాదాపు 8,400 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. దీని విలువ సుమారు రూ.67.17 కోట్లుగా ఉంది. పనితీరు ఆధారిత ప్రోత్సాహకం (పీఎల్‌ఐ) చెల్లింపు, అదనపు బాధ్యతలు నిర్వర్తించినందుకు చెల్లించే భత్యాలు, వేతనాల పెంపు, ప్రయాణ భత్యాల పెంపు, పదోన్నతులు, కారుణ్య నియామకాలు తదితర ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను ఈ ఒప్పందం పరిష్కరించింది.

బీహార్ గ్రామీణ బ్యాంక్ వర్కర్స్ ఆర్గనైజేషన్ (బీజీబీడబ్ల్యూవో), బ్యాంకు యాజమాన్యానికి మధ్య 2026 అక్టోబర్ 23న కుదిరిన రెండో రాజీ ఒప్పందం ద్వారా దాదాపు 2,500 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. దీని ద్వారా సుమారు రూ 10.52 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు లభించనుండగా, ఇందులో ప్రతి ఏటా అందించే సుమారు రూ. 9.02 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. 12వ ద్వైపాక్షిక ఒప్పందాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) పెంపు, దివ్యాంగ ఉద్యోగులకు రవాణా భత్యం పెంపు, ఓవర్‌టైమ్ చెల్లింపులు, పదోన్నతుల ప్రక్రియలో పారదర్శకత, సంప్రదింపుల మండలి ఏర్పాటు లాంటి ప్రధాన డిమాండ్లను ఈ ఒప్పందం పరిష్కరించింది.

ఉద్యోగ సంఘాలు, బ్యాంక్ యాజమాన్య క్రియాశీలక భాగస్వామ్యం, సహకారంతో చేపట్టిన నిర్మాణాత్మక చర్చల ద్వారా ఈ రెండు రాజీ ఒప్పందాలు కుదిరాయి. వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి, పారిశ్రామిక సామరస్యాన్ని బలోపేతం చేయడానికి తోడ్పడ్డాయి.

ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించడం, న్యాయమైన కార్మిక విధానాలను ప్రోత్సహించడం, సమర్థవంతమైన రాజీ చర్చలు, నిర్మాణాత్మక సంప్రదింపుల ద్వారా సామరస్యపూర్వక పారిశ్రామిక సంబంధాలను పెంపొందించడంలో చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) సంస్థకు ఉన్న అంకితభావానికి ఈ విజయవంతమైన రాజీ ప్రయత్నాలు నిదర్శనంగా నిలుస్తాయి.

రిమ్స్‌లో వరుస ఘటనలు.. ప్రభుత్వం బాధ్యత వహించాలి



ఆదిలాబాద్, అక్టోబర్ 29: నిరుపేదలకు వైద్య సేవలు అందించే రిమ్స్ ఆస్పత్రిలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలపై ప్రభుత్వం బాధ్యత వహించాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ డిమాండ్ చేశారు.

గురువారం తన నివాసంలో నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉట్నూర్‌కు చెందిన సునీత అనే బాలింత, ఆమె కవల శిశువులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

వైద్య సేవలు మెరుగుపరచాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన రిమ్స్‌కు ప్రతిరోజూ వందలాది మంది పేద రోగులు వైద్యం కోసం వస్తుంటారని రాథోడ్ పేర్కొన్నారు. రెండు నెలల క్రితం ఆస్పత్రిలో ఏసీ పేలిన ఘటనలో ఐదుగురు శిశువులు మృతి చెందిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిమ్స్‌కు ప్రతిరోజూ 300 నుంచి 500 మంది వరకు గర్భిణులు స్కానింగ్ పరీక్షల కోసం వస్తుంటారని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, ఆస్పత్రిలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ, నియోజకవర్గ నాయకుడు శ్రీపతి లింగాగౌడ్, పట్టణ అధ్యక్షుడు తన్నీరు సతీష్, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు రాథోడ్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

ఖో ఖో, హాకీ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

-ఎమ్మెల్యే బొజ్జు పటేల్, పిఓ మంద మకరంద్ అభినందనలు



ఆదిలాబాద్, అక్టోబర్ 29: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ 'ఖో ఖో' పోటీల్లో, అలాగే అలంపూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ హాకీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా,మంద మకరందులు అభినందించారు.

ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా జట్లలో 90 శాతానికి పైగా ఉట్నూర్ గిరిజన క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులే ఉండడం ఎంతో సంతోషదాయకమని కొనియాడారు. కోచ్‌ల శిక్షణ, క్రీడాకారుల కృషి వల్ల గత మూడేళ్లుగా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గిరిజన విద్యార్థులు సత్తా చాటుతూ జిల్లాకు, ఐటీడీఏకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడి పోటీలు జరిగిన తీరు, ఇతర జట్లపై సాధించిన పాయింట్లు, గోల్స్ వివరాలు మరియు వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఎమ్మెల్యే అందజేసిన స్పోర్ట్స్ కిట్లను ధరించిన విద్యార్థులతో కలిసి వారు ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ (జనరల్) వసంతరావు, జాదవ్ రాజ్ కుమార్, డీడీ అశోక్ గౌడ్, డిటిడిఓలు నిహారిక, సురేష్, డిప్యూటీ డీఈఓ గొడం చందన్, క్రీడల అధికారి కే. పార్థసారథి, భూక్య రమేష్, మడవి షేకు, ఏసీఎంఓ జగన్, పలువురు అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్థిక సమ్మిళిత పథకాలను అర్హులందరికీ అందించేందుకు తెలంగాణలో డిసెంబర్ 31 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: అర్హులైన పౌరులకు బ్యాంకింగ్ సేవలు, సామాజిక భద్రతా పథకాలు, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలు అందేలా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డీఎఫ్ఎస్) తెలంగాణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

ఆర్థిక సమ్మిళిత (ఎఫ్ఐ) పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా 2026 అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల నమోదుకు సహాయపడేందుకు, ఆర్థిక సేవలను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణలోని గ్రామ పంచాయతీలు (జీపీలు), పట్టణ స్థానిక సంస్థల్లో (యూఎల్‌బీలు) బ్యాంకు శాఖలు శిబిరాలు నిర్వహిస్తాయి.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) పథకాల్లో నమోదుపై ఈ కార్యక్రమం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై కింద ఆధార్ అనుసంధానం, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాలు తెరవడం, అత్యంత వెనుకబడిన గిరిజన తెగల (పీవీటీజీ) కుటుంబాలకు పీఎంజేడీవై ఖాతాలు తెరవడం వంటి ఇతర కార్యకలాపాలను కూడా చేపడుతున్నారు.ఇన్‌ఆపరేటివ్ పీఎంజేడీవై ఖాతాలను తిరిగి వినియోగంలోకి తేవడం, ఇప్పటికే ఉన్న పీఎంజేడీవై, ఇతర పొదుపు ఖాతాలకు రీ-కేవైసీ నిర్వహించడం, పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ కేవైసీ (సీ-కేవైసీ) ఐడీలను రూపొందించడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యాలు. పొదుపు ఖాతాలు, లాకర్లు సహా ఇతర సదుపాయాలకు సంబంధించిన నామినీ వివరాలను కూడా నవీకరిస్తున్నారు.

ఆర్థిక సమ్మిళిత పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్, డిజిటల్ మోసాల నివారణపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

ఎవరూ క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై అవగాహన పెంచేందుకు "ఆపీకీ పూంజీ, ఆప్‌కా అధికార్" కార్యక్రమాన్ని సైతం ఈ ప్రచార కార్యక్రమ ంలో భాగంగా ప్రోత్సహిస్తున్నారు. అర్హులైన పీఎం-కిసాన్ లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) సదుపాయం అందించేందుకు దరఖాస్తుల సేకరణకు కూడా తోడ్పడుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) కన్వీనర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు శాఖలు గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో శిబిరాలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ శిబిరాల్లో ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రతా పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక మోసాలను నివారించే చర్యలపై సమాచారం అందిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులను నమోదు చేస్తూ, అవసరమైన పత్రాలను బ్యాంకు అధికారులు సేకరిస్తున్నారు.ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద 18 నుంచి 70 ఏళ్ల వయసున్న అర్హులకు ఏటా ?20 ప్రీమియంతో ప్రమాద వశాత్తు మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే -2 లక్షల వరకు బీమా రక్షణ లభిస్తుందని ఆయన తెలిపారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ



కరీంనగర్, అక్టోబర్ 29: : ప్రజా సేవలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ప్రతి ఉద్యోగి బాధ్యతని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అధికారులు పనిచేయాలని సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ మహేందర్ రెడ్డి, సీఐ ప్రేమ్ పాల్గొని అవినీతి నివారణ, ఉద్యోగుల నైతిక బాధ్యతలపై అవగాహన కల్పించారు.

అవినీతి నివారణ ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాదని, అధికారులు, ఉద్యోగులు, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని ప్రసూనాంబ అన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించి మెరుగైన పాలన అందించాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల జాప్యంపై నవంబర్ 2న నిరాహార దీక్ష



కరీంనగర్, అక్టోబర్ 29: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పెండింగ్ అభివృద్ధి పనుల సాధన కోసం నవంబర్ 2న అంతర్గాం మండల కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెల్లడించారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్గాం-మంచిర్యాల మధ్య గోదావరి వంతెన, ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాల్లో జాప్యంతో పాటు పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.

పెద్దంపేట, రాయదండి ప్రాంతాల్లో దశాబ్దాలుగా కురుజు కమ్మి భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ప్రత్యేక జీవో ద్వారా రైతులకు వేలు చేకూర్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో రామగుండంలో అభివృద్ధి శూన్యమని, కూల్చివేతల వల్ల వ్యాపారులు అప్పులపాలయ్యారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్ రమేష్, టీబీజీకేఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, అచ్చ వేణు తదితరులు పాల్గొన్నారు.

మేఘ్య తండా- గనీగ్లీ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నల్గొండ, అక్టోబర్ 29: పెన్‌పహాడ్ మండలంలోని మేగ్య తండా నుండి గంగ్లీ తండా వరకు 1 కోటి 84 లక్షల రూపాయల ట్రైబల్ ఫండ్ ద్వారా విడుదలైన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే మేఘ్యతండ, గంగ్లీ తండ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ప్రయాణ సమయం తగ్గి, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, ఇతర ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రాజు నాయక్, సూర్యాపేట మార్కెట్ మాజీ చెర్మన్ తూముల భుజంగా రావు, యాట ఉపేందర్, వరలక్ష్మి, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, కళ్యాణ్, కరుణ రెడ్డి, కొండేటి పవన్, కృష్ణ, మనోహర్, దర్మా నాయక్ పాల్గొన్నారు.

ఆర్మేనియా.. యెరెవన్‌లో సీబీడీ సీఓపీ-17లో జీవవైవిధ్య సంరక్షణ, గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేంవర్క్‌ల ప్రభావవంత కార్యాచరణల పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించిన భారత్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: ఆర్మేనియాలోని యెరెవన్‌లో పదిహేడో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ టు ది కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ (సీబీడీ సీఓపీ-17)కు సంబంధించిన ఉన్నత స్థాయి సెగ్మెంటులో భారతదేశం తరఫున కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పు శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈ రోజు పాల్గొని, భారత్ ప్రకటనను చదివారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంతో పాటు, ప్రకృతితో సామరస్యం ఏర్పరుచుకుంటూ ముందుకు పోయే దిశగా జరుగుతున్న ఉమ్మడి కృషిని బలోపేతం చేసేందుకు భారత్ నిబద్ధతతో పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.

కున్‌మింగ్-మాంట్రియల్ అంతర్జాతీయ జీవ వైవిధ్య ప్రాథమిక ప్రణాళిక (గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేంవర్క్) సంబంధిత కార్యాచరణలో ఆయా దేశాల ప్రాధాన్యాలు, పరిస్థితులు, చట్టాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగవలసి ఉంటుందని శ్రీ యాదవ్ అన్నారు. అంతేకాకుండా అభివృద్ధి చెందిన దేశాలు చాలినంత స్థాయిలో, మార్పులకు తావు ఉండని రీతిలో ఆర్థిక సహాయాన్ని అందుబాటులో ఉంచాలని, సామర్థ్యాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని, సాంకేతికత బదలాయింపులు కూడా చోటు చేసుకోవాలని ఆయన అన్నారు. కాలీ ఫండ్ సహా ఓ బహుళపక్ష వ్యవస్థ ద్వారా జెనెటిక్ వనరులకు సంబంధించిన డిజిటల్ సీక్వెన్స్ సమాచారాన్ని అందజేయడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను పరస్పరం సమానంగా పంచుకొనే పద్ధతిని భారత్ సమర్థిస్తోందని మంత్రి అన్నారు. కృత్రిమ జీవవిజ్ఞానశాస్త్రం (సింథెటిక్ బయాలజీ), బయోసేఫ్టీ విషయాలలో విజ్ఞాన ఆధారితమైన, నష్టభయాన్ని దామాషా పద్ధతిలో ఎదుర్కొనే, ముందుజాగ్రత్తలతో కూడిన విధానాల్ని అవలంబించడం ఎంతైనా అవసరమని మంత్రి సూచించారు. భారత్ ఆధునిక జాతీయ జీవవైవిధ్య వ్యూహం, కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్న క్రమంలో గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేంవర్కును అమలు చేయడానికి 23 జాతీయ బయోడైవర్సిటీ టార్గెట్లను, 142 నూచికలను నిర్దేశించుకుందని ఆయన తెలిపారు.

జీవవైవిధ్య సంరక్షణ రంగంలో భారత్ సాధించిన పురోగతిని శ్రీ యాదవ్ ప్రస్తావిస్తూ, దేశంలో 1,134 సంరక్షిత ప్రాంతాలు, 103 రామ్‌సర్ స్థలాలు, 57 జీవవైవిధ్య వారసత్వ స్థలాలకు తోడు 18 జీవావరణ (బయోస్ఫియర్) రిజర్వులు ఉన్నాయని తెలిపారు. వాటిలో 13 యునెస్కో మ్యాన్ అండ్ బయోస్ఫియర్ నెట్‌వర్క్ పరిధిలోకి వస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఆరంభించిన 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ప్రపంచంలో ఏడు బిగ్ క్యాట్ ప్రజాతులు, వాటి సహజ స్థలాల సంరక్షణార్థం అంతర్జాతీయ సహకారాన్ని ముందుకు తీసుకుపోతోందని మంత్రి వివరించారు. 'మిషన్ లైఫ్', 'ఏక్ పేడ్ మా కే నామ్' పర్యావరణం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్న భావనను మరింత బలోపేతం చేస్తున్నాయని, జీవ వైవిధ్య సంరక్షణను సమాజ సామూహిక కృషిగా ప్రచారం చేస్తున్నాయని కూడా ఆయన వెల్లడించారు.

జీవవైవిధ్య సంరక్షణనే కాకుండా పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణను కూడా ముందుకు తీసుకుపోతోందని మంత్రి వివరించారు. మడ అడవుల పునరుద్ధరణకు ఉద్దేశించిన మ్యాన్‌గ్రోవ్ ఇనీషియేటివ్ ఫర్ షోర్‌లైన్ హ్యాబిటాట్స్ అండ్ ట్యాంజిబుల్ ఇన్‌కమ్స్ (ఎమ్ఐఎన్‌హెచ్‌టీఐ), మాగాణి నేలల సంరక్షణకు 'అమృత్ ధరోహర్', సుస్థిర ప్రాతివదికన భూ నిర్వహణ, భూ సార పరిరక్షణ లక్ష్యాలతో 'సాయిల్ హెల్త్ కార్డ్ స్కీమ్' సహా వివిధ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. బయోడైవర్సిటీ కన్వెన్షన్ లక్ష్యాలకు అనుగుణంగా భారత్ తన చట్టాలలో కొన్ని సానుకూల మార్పులను తీసుకువచ్చిందని, క్షేత్ర స్థాయిలో వికేంద్రీకృత వ్యవస్థ ద్వారా వనరుల చెంతకు చేరడం, ప్రయోజనాలను ఉమ్మడిగా పొందడానికి గ్రామస్థాయి సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సంఘాలలో స్థానికులు పాలుపంచుకునేటట్లు వారిని ప్రోత్సహిస్తున్నామని, దీంతో బయోలాజికల్ వనరులను సుస్థిర ప్రాతివదికన ఉపయోగించుకోవడం వల్ల కలిగే లాభాలు వారికి అందేందుకు మార్గం సుగమం అవుతుందని శ్రీ యాదవ్ వివరించారు.

బహుళ పక్ష సహకారం అంశంలో భారత్ నిబద్ధతను శ్రీ యాదవ్ పునరుద్ఘటిస్తూ, 'కున్‌మింగ్-మాంట్రియల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేంవర్క్'ను అమలు చేసేటప్పుడు "ఈ భూగ్రహం అన్ని దేశాలదీ, మానవాళి అంతా ఒకే కుటుంబం, మన అందరికీ ఉమ్మడి భవిత" అన్న సదాశయాన్ని స్ఫూర్తిగా తీసుకుంటున్నామన్నారు. అన్ని పక్షాలతో కలసి పనిచేయడాన్ని భారత్ ఇక మీదటా కొనసాగిస్తుందన్నారు.

కార్పొరేషన్ పాలనకు సాంకేతిక హంగులు..

క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య!

నల్గొండ, అక్టోబర్ 29: నల్గొండ నగరపాలక సంస్థలో ఆధునిక సాంకేతికతతో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరుస్తూ, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం కార్పొరేషన్ వాహనాల పర్యవేక్షణ కోసం నూతనంగా రూపకల్పన చేసిన క్యూఆర్ కోడ్ విధానాన్ని ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్యూఆర్ కోడ్ ద్వారా చెత్త సేకరణ వాహనాల కదలికలు, డీజిల్ వినియోగం, వాహనాల మరమ్మతుల వివరాలను నులభంగా పర్యవేక్షించవచ్చని చెప్పారు. దీనివల్ల పారిశుద్ధ్య సేవల్లో పారదర్శకత పెరిగి ఇంధనం, సమయం ఆదా అవుతాయన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

కార్మికుల పై ప్రత్యేక శ్రద్ధ

అనంతరం మున్సిపల్ కార్యాలయంలో శ్రీ సత్య డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ, కమిషనర్ బి. వంశీకృష్ణలతో కలిసి మేయర్ ప్రారంభించారు. నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో డాక్టర్ అరవింద్ రెడ్డి, డాక్టర్ జిశాంక్, డాక్టర్ నందిని తదితర వైద్య బృందం కార్మికులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'వికసిత్ భారత్ బిల్డథాన్- 2025' విజేతలను సత్కరించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రేపు, అంటే 2026 అక్టోబర్ 28న 'వికసిత్ భారత్ బిల్డథాన్ (వీబీబీ) 2025' ముగింపు, సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన ఆవిష్కరణలకు గాను విజేతలుగా నిలిచిన విద్యార్థులను సన్మానించారు.

భారతదేశంలో పాఠశాల విద్యతో పాటు క్షేత్ర స్థాయిలో నూతన ఆవిష్కరణలకు ఒక ముఖ్య ఘట్టంగా వీబీబీ 2025 నిలుస్తోంది. ఈ కార్యక్రమాన్ని అధికారికంగా "అతి పెద్ద ఇన్నొవేషన్ సొల్యూషన్ కాంపిటీషన్"గా గుర్తించి, గిన్నెస్ ప్రపంచ రికార్డుల ధ్రువపత్రాన్ని ప్రకటించారు. ఇది భారతదేశ యువత ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చుకొనేటట్లు చేసింది.

కార్యక్రమంలో 10 జాతీయ స్థాయి విజేత జట్లను, నూతన ఆవిష్కర్తలను బహుమతులతో సత్కరించనున్నారు. ఈ సందర్భంగా పరివర్తన ప్రధాన సేవలను, మాడళ్లను పరిచయం చేస్తారు. ఇదే కార్యక్రమంలో అధికారిక గిన్నెస్ వరల్డ్ రికార్డ్ ప్రదానోత్సవాన్ని కూడా నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం (డీఓఎస్ఈఎల్) 'ఉల్లాస్-నవ్ భారత్ సాక్షరతా కార్యక్రమం'లో భాగంగా టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (టీఈఐస్)కు మార్గదర్శకాలను విడుదల చేస్తారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వేస్ట్)పై అవగాహనను కలిగించడానికి, ఈ-వేస్టును సేకరించడానికి మంత్రిత్వ శాఖ లోని డీఓఎస్ఈఎల్, ఉన్నత విద్య విభాగం కలసి 'ప్రత్యేక ప్రచార ఉద్యమం 6.0'లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా తెలియజేస్తారు.

విద్య శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌధరీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డీఓఎస్ఈఎల్ కార్యదర్శి శ్రీ టి.కె. అనిల్ కుమార్, డీఓఎస్ఈఎల్ అదనపు కార్యదర్శి శ్రీ ధీరజ్ సాహూ, ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సీతారామ్‌లతో పాటు మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులు, స్వతంత్ర ప్రతిపత్తి సంస్థల ప్రతినిధులు, రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన విద్యా విభాగాలు, భాగస్వామ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరు అవుతారు.

'వికసిత్ భారత్ బిల్డథాన్ (వీబీబీ) 2025'ను అటల్ ఇన్నొవేషన్ మిషన్ (ఏఐఎమ్), నీతి ఆయోగ్, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)ల సహకారంతో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం (డీఓఎన్ఈఎల్) నిర్వహిస్తోంది. పాఠశాల విద్యార్థుల్లో నమన్యలను కొత్త కొత్త వద్దతుల్లో పరిష్కరించడం, ఔత్సాహిక పారిశ్రామికత్వం, విజ్ఞానశాస్త్రం వట్ల అభిరుచిని పెంచే ధ్యేయంతో 'వీబీబీ 2025'ను మొదలుపెట్టారు. 'ఆత్మనిర్భర్ భారత్', 'స్వదేశీ', 'లోకల్ ఫర్ లోకల్', 'సమృద్ధ భారత్'.. ఈ నాలుగు కీలక అంశాలకు పెద్ద పీట వేస్తున్న వీబీబీ 2025 క్షేత్ర స్థాయిలో గొప్ప ప్రతిస్పందనకు నోచుకుంది. ఆలోచన, ఆచరణ.. రెండు విధాలుగానూ మొత్తం 2,87,967 ప్రాజెక్టులను ముందుకు తెచ్చారు. దేశంలో పాఠశాల స్థాయిలో నూతన ఆవిష్కరణలకు సంబంధించిన విస్తారిత అనుబంధ వ్యవస్థ అంతకంతకు వ్యాప్తి చెందుతుండగా దానిని మరింత బలోపేతం చేయడం, విద్యార్థులను తరగతి గదులలో ఆర్జించే జ్ఞానానికి తోడు నిత్యజీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలను పరిష్కరించే వారుగా తీర్చిదిద్దడం, పేటెంట్లను సంపాదించే స్థాయికి వారు ఎదిగేందుకు తోడ్పడడం, విద్యార్థులు భవిష్యత్తులో నూతన వాణిజ్య సంస్థలను నెలకొల్పి 'వికసిత్ భారత్ 'లక్ష్య సాధనకు చోదకశక్తిగా మారేటట్లు వారిని వీబీబీ ప్రోత్సహిస్తుంది.

బకాయిలు చెల్లించకుంటే జెన్‌కోకు బొగ్గు రవాణా అడ్డుకుంటాం

డిపెండెంట్లకు నియామక పత్రాలు అందజేయాలి ఈ నెల 4న జీఎం కార్యాలయాల ముట్టడి

గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



కరీంనగర్, అక్టోబర్ 29: సింగరేణి బొగ్గు వరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించకుంటే.. సింగరేణి నుంచి జెన్‌కో విద్యుత్ కేంద్రాలకు వెళ్లే బొగ్గు రవాణాను అడ్డుకుంటామని సింగరేణి గుర్తింపు సంఘం అధినేత, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. గురువారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బకాయిల చెల్లింపులో జరుగుతున్న నిర్లక్ష్యంపై మండిపడ్డారు. నెలకు ఒకసారి నిర్వహించాల్సిన మెడికల్ బోర్డును నిర్వహించడం లేదని, ఏరియా స్థాయిలోనే కాకుండా కార్పొరేట్ స్థాయిలోనూ బోర్డు నిర్వహించకపోవడం పూర్తిగా నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో సుమారు 200 మంది డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, దీనికి నిరసనగా ఈ నెల 4వ తేదీన కోల్‌బెల్ట్ ఏరియాలోని జీఎం కార్యాలయాలను ముట్టడిస్తామని సీతారామయ్య హెచ్చరించారు.

రాజకీయ జోక్యం కారణంగా సింగరేణి బొగ్గు వరిశ్రమకు కష్టాలు ఎదురవుతున్నాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ అన్నారు. గుర్తింపు సంఘంతో చేసుకున్న ఒప్పందాలను యాజమాన్యం అమలు చేయడం లేదని మండివడ్డారు. కంపెనీలో సామగ్రి కొనుగోలుకు కూడా డబ్బుల కొరత ఏర్పడటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణిలో సుమారు 2 వేల ప్రమోషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మారుపేర్ల సమస్య పరిష్కారంలో కావాలనే జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. సొంతింటి పథకంపై ఒప్పందం కుదిరేలా చేసింది ఏఐటీయూసీ మాత్రమేనని చెప్పారు. ఈ సమావేశంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య గౌడ్, సారయ్య, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిక్కనూరును కరువు మండలంగా ప్రకటించాలి

కాంగ్రెస్ నాయకుల డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 29:(నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన వరి వంటలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇటిక్యాల బాగా రెడ్డి మాట్లాడుతూ.. 'ఎల్ నినో' ప్రభావంతో సరైన వర్షాలు లేక బోరు బావుల్లో నీటిమట్టం పూర్తిగా పడిపోయిందని, దీనివల్ల రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి, బిక్కనూరును కరువు మండలంగా ప్రకటించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎండిన పంటలను పరిశీలించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, ప్యాక్స్ (సొసైటీ) అధ్యక్షుడు రాజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, పిల్లి సంతోష్, తిప్పని ఇస్తారీ, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహులు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన వైద్య సేవలతో రోగుల ముఖాల్లో చిరునవ్వులు నింపాలి

చిరునవ్వు డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 29: దంత వైద్య సేవల కోసం వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, వారి ముఖాల్లో చిరునవ్వులు కనిపించేలా సేవలు అందించాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నగరంలోని న్యూటౌన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చిరునవ్వు డెంటల్ హాస్పిటల్‌ను గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ నగరంలో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందు బాటులోకి వస్తుండటం సంతోషకరమన్నారు. గతంలో మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం హైదరాబాద్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన వైద్య సేవలు మహబూబ్‌నగర్‌లోనే అందుబాటులోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు.

మేడి అఖిల్ హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

కత్తి, సెల్‌ఫోన్లు స్వాధీనం.. పాత కక్షలే హత్యకు కారణం



ఖమ్మం, అక్టోబర్ 29: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు.

పోలీసుల విచారణ ప్రకారం.. పాత గొడవలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితులుగా పేర్కొన్న దంత్యాల గణేష్ అలియాస్ గని, సిరిపురం సాత్విక్ అలియాస్ చిన్ను హత్యకు పథకం రచించారు. మద్యం తాగిస్తామని నమ్మించి అఖిల్‌ను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి కత్తి, సిమెంట్ ఇటుకతో దాడి చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనలో అఖిల్ మృతి చెందాడు.ఈ కేసులో దంత్యాల గణేష్, సిరిపురం సాత్విక్‌తో పాటు ముద్దంగుల వెంకటేష్ అలియాస్ చిన్ని, తరాల ప్రదీప్‌లను కొత్తగూడెం బస్‌స్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్‌పే లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను కూడా సేకరించారు. వ్యక్తిగత కక్షలతో హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కేసులో ఇతరుల ప్రమేయం, ఆర్థిక లావాదేవీలపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. కేసు ఛేదనలో టెక్నికల్ టీమ్ కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, పెట్టుబడుల సంబంధాలను బలోపేతం చేసేలా నెదర్లాండ్స్‌లో ఉన్నతస్థాయి చర్చలు నిర్వహించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: నెదర్లాండ్స్‌లో కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా 2026 అక్టోబర్ 26న డచ్ ప్రభుత్వ నేతలు, పార్లమెంటేరియన్లు, అక్కడి ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో వలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ద్వైపాక్షిక ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడం, వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించడం, భారత-డచ్ సంస్థల మధ్య భాగస్వామ్యానికి గల కొత్త అవకాశాలను గుర్తించడంపై ఈ చర్చలు సాగాయి.

విదేశీ వాణిజ్యం, అభివృద్ధి సహకార శాఖ మంత్రి స్టోర్డ్ స్టోర్డ్‌స్మా, ఆర్థిక వ్యవహారాలు, వాతావరణ మార్పుల శాఖ మంత్రి హెలీన్ హెర్బర్ట్, నార్త్ హాలెండ్ ప్రావిన్స్ కింగ్స్ కమిషనర్ ఆర్థర్ వాన్ డిజ్క్‌లతో శ్రీ పీయూష్ గోయల్ సమావేశాలు నిర్వహించారు.

విదేశీ వాణిజ్యం, అభివృద్ధి సహకారంపై డచ్ హౌస్ ప్రతినిధుల కమిటీ, యూరోపియన్ వ్యవహారాల సెనేట్ కమిటీ సభ్యులతో కూడా కేంద్ర మంత్రి చర్చలు నిర్వహించారు. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులతో పాటు విస్తృతమైన భారత-యూరోపియన్ యూనియన్ ఆర్థిక భాగస్వామ్యంపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ సమావేశాలు ఒక మంచి అవకాశాన్ని కల్పించాయి.

ఆ రోజు నిర్వహించిన కార్యక్రమాల్లో "భారత్?నెదర్లాండ్స్ బిజినెస్ ఫోరం" ముఖ్యమైనది. దీనిని కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్, నెదర్లాండ్స్ విదేశీ వాణిజ్యం, అభివృద్ధి సహకార శాఖ మంత్రి శ్రీ స్టోర్డ్ స్టోర్డ్‌స్మా సంయుక్త అధ్యక్షతన నిర్వహించారు. భారత, డచ్ వ్యాపార రంగ ప్రముఖులతో సహా దాదాపు 200 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే కీలక అవకాశాలపై ఈ ఫోరం ప్రధాన దృష్టిని సారించింది. ముఖ్యంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించడం, పెట్టుబడి భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, మార్కెట్ అవకాశాలను మెరుగుపరచడం, కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై చర్చలు జరిగాయి. భారతదేశ, డచ్ ఆర్థిక వ్యవస్థల్లోని పరస్పరం ప్రయోజనం చేకూర్చే అంశాలపై చర్చించారు. ఎఫ్‌టీఏ పరిధిలో లభించే అవకాశాలను స్పష్టమైన వ్యాపార భాగస్వామ్యాలుగా, పెట్టుబడులుగా మలచుకోవడానికి, భారత్-ఐరోపాల మధ్య సరఫరా వ్యవస్థలను మరింత పటిష్ఠంగా అనుసంధానించడానికి రెండు దేశాల మధ్య నన్నిహిత పారిశ్రామిక సంబంధాలు అవసరమని ఈ సమావేశం స్పష్టం చేసింది.

పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ కార్యక్రమంలో భాగంగా పలు ప్రముఖ డచ్ సంస్థల సీఈవోలతో శ్రీ పీయూష్ గోయల్ వ్యక్తిగత సమావేశాలు నిర్వహించారు. వ్యాపార ప్రాధాన్యాలు, పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై పారిశ్రామిక దిగ్గజాలతో చర్చించే వేదికలుగా ఈ సమావేశాలు నిలిచాయి. సెమికండక్టర్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, ఇంధన-పారిశ్రామిక పరిష్కారాలు, సాంకేతిక పరిజ్ఞానం, రిటైల్ తదితర విభిన్న రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు ఇందులో పాల్గొన్నాయి.

ది హేగ్‌లోని భారత రాయబార కార్యాలయం, హెచ్ఎస్‌బీసీ నెదర్లాండ్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలోనూ శ్రీ పీయూష్ గోయల్ పాల్గొన్నారు. దీనిలో 15 డచ్ కంపెనీల సీఎక్స్‌వోలు పాల్గొన్నారు.

భారత్-నెదర్లాండ్స్ మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు, మరింత లోతైన ఆర్థిక సహకారానికి ఉన్న అవకాశాలపై వ్యాపార రగంలోని ప్రముఖులతో ప్రత్యక్షంగా చర్చించేందుకు ఈ రౌండ్‌టేబుల్ సమావేశం దోహదపడింది. వ్యాపార పరిస్థితులపై పరస్పర అభిప్రాయాలను పంచుకొని, ప్రైవేట్ రంగాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలను గుర్తించే వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది.

తన పర్యటనలో భాగంగా మీడియా ప్రతినిధులతో కూడా శ్రీ పీయూష్ గోయల్ ముచ్చటించారు. ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేర్చడం, భారత్?ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో భారత్?నెదర్లాండ్స్ ఆర్థిక సంబంధాల్లో సాధిస్తున్న వృద్ధి గురించి మంత్రి వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలను విస్తరించేందుకు ఉన్న విస్తృత అవకాశాల గురించి వివరించారు. యూరోపియన్ మార్కెట్లకు ప్రవేశ ద్వారంగా నెదర్లాండ్స్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.

ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపుగా వాడాలి!

విద్యుత్ ఆదాపైనా అవగాహన కల్పించాలి.. అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగి, వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బుధవారం అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మూడో సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ పైప్‌లైన్లు, బోర్లు, చేతిపంపులను నిరంతరం పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉదయం, సాయంత్రం మైకుల ద్వారా నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించారు. అనవసరంగా విద్యుత్‌ను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

సమావేశానికి గైర్హాజరైన సర్పంచులు, ప

స్టార్టప్ మద్దతు, నియంత్రణ సంస్కరణలు, డిజిటల్ సింగిల్-విండో క్లియరెన్స్‌ల ద్వారా విశ్వాసంతో కూడిన పాలనను ముందుకు తీసుకెళ్తున్న డీపీఐఐటీ

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29: అనుమతి ఆధారిత నియంత్రణ విధానం నుంచి విశ్వాసంతో కూడిన నియంత్రణ విధానం వైపు సాగే ప్రయాణానికి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ) చర్యలు చేపట్టింది. అంకుర వ్యవస్థ, నిబంధనల నడలింపు, రంగాలవారీగా నియంత్రణలు, ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, సింగిల్-విండో క్లియరెన్స్‌ల పరంగా చేపట్టిన సంస్కరణలు వ్యాపారాలపై నిబంధనల భారాన్ని తగ్గించాయి. వ్యాపారాల ప్రారంభం, ఉద్యోగ కల్పన, పెట్టుబడులు, డిజిటల్ సేవలందించటంలో సత్ఫలితాలను సాధించాయి.

ఇప్పటివరకు 2,50,046 అంకుర సంస్థలను డీపీఐఐటీ గుర్తించింది. ఇవి 770కి పైగా జిల్లాల్లో 56 పరిశ్రమల పరిధిలో 25.42 లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించాయి. వీటిలో 52 శాతం అంకుర సంస్థలు నాన్-మెట్రో నగరాల్లోనివి కాగా, 48 శాతం అంకుర సంస్థల్లో కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 34,200గా ఉన్న వార్షిక గుర్తింపులు 2024-25 నాటికి 36,440కి పెరిగాయి.

స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ ద్వారా 244 ఇంక్యుబేటర్ల ద్వారా 32 రాష్ట్రాలు, యూటీల్లోని 4,194 అంకుర సంస్థలకు రూ. 775.67 కోట్ల నిధులను అందించారు. ఇందులో 2,147 మహిళల నేతృత్వంలోని అంకుర సంస్థలు, టైర్-ఎఎ, టైర్-ఎఎఎ నగరాలకు చెందిన 2,356 అంకుర సంస్థలున్నాయి. ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్ పథకం ద్వారా ఎస్ఐడీబీఐ సంస్థ 166 ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌కు (ఏఐఎఫ్) రూ. 12,623 కోట్లను కేటాయించింది. ఇవి 1,475 అంకుర సంస్థల్లో రూ. 28,254 కోట్లను పెట్టుబడిగా పెట్టాయి.

క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా 41,637 మందికి ఉపాధి కల్పిస్తున్న అంకుర సంస్థలకు రూ. 1,662.71 కోట్ల విలువైన 532 రకాల రుణాలకు పూచీకత్తును అందించారు. ఒక్కో రుణగ్రహీతకు గ్యారంటీ పరిమితిని రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లకు పెంచారు. అలాగే 27 కీలక రంగాలకు సంబంధించిన వార్షిక రుసుమును ఒక శాతానికి తగ్గించారు.

ఏంజెల్ ట్యాక్స్ రద్దు, లిస్టెడ్, అన్-లిస్టెడ్ షేర్లపై దీర్ఘకాలిక మూలధన లాభాల వన్ను హేతుబద్ధీకరణ, బీమా కంపెనీలు, ఈపీఎఫ్ఓ, సూపర్‌యాన్యుయేషన్ ఫండ్లు, గ్రాట్యుటీ ఫండ్లు ఏఐఎఫ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించటం వంటి అంశాలతో మొత్తం 63 నియంత్రణ సంస్కరణలు అమలయ్యాయి. అదనంగా 4,467 అంకుర సంస్థలు సెక్షన్ 80-ఐఏసీ అర్హతా సర్టిఫికెట్‌ను పొందాయి.

మునువటి అనుభవం, టర్నోవర్, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ) నిబంధనలను సడలించటంతో గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జెమ్)లో నవోదైన అంకుర సంస్థల సంఖ్య జనవరి 2021 నాటికి 7,929 ఉండగా, ఇప్పుడు 43,260కి పెరిగింది. ఈ అంకుర సంస్థలు ప్రభుత్వ కొనుగోలుదారులకు రూ. 68,105 కోట్ల విలువైన 6.23 లక్షల ఆర్డర్లను అందించాయి. 2016లో కేవలం నాలుగు రాష్ట్రాలు, యూటీలకే పరిమితమైన ప్రత్యేక స్టార్టప్ విధానాలు ఇప్పుడు 32కి విస్తరించాయి. అదనంగా 17 రాష్ట్రాలు, యూటీల్లో 104 కొత్త ఇంక్యుబేటర్లు ఏర్పాటయ్యాయి. ఇక తేజస్ కార్యక్రమం 27 రాష్ట్రాలు, యూటీల్లోని 132 జిల్లాలకు విస్తరించింది.

కేంద్ర మంత్రిత్వశాఖలు, రాష్ట్రాలు, యూటీల పరిధిలో మొత్తం 47,957 నిబంధనల భారం తగ్గింది. వీటిలో 22,290 డిజిటలీకరణ చేశారు. 16,141 నరళీకరించారు. 5,255 నేరపూరిత జాబితా నుంచి తొలగించారు. 4,271 పూర్తిగా ఎత్తివేశారు. కేంద్ర చట్టాలకు చెందిన 900 నిబంధనలను జన్ విశ్వాస్ చట్టాలు నేర రహితంగా మార్చాయి. 2023లో 42 చట్టాల్లోని 183 నిబంధనలు, 2026లో 79 చట్టాల్లోని 717 నిబంధనలను నేరరహితంగా మార్చారు.

వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బీఆర్ఏపీ)కు సంబంధించిన ఏడు ఏడిషన్ల ద్వారా రాష్ట్రాలు, యూటీలు 9,700కి పైగా సంస్కరణలను అమలు చేశాయి. జిల్లా బీఆర్ఏపీ ద్వారా జిల్లా కలెక్టరేట్లు, డెవలప్‌మెంట్ అథారిటీలు, పట్టణ స్థానిక సంస్థలకు 222 సంస్కరణలు వర్తిస్తాయి.

ఇరవై తొమ్మిది కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా క్రమబద్ధీకరించారు. లేఆఫ్, మూసివేతకు ముందస్తు అనుమతి కోరే కార్మికుల పరిమితిని 100 నుంచి 300కి పెంచారు. విద్యుత్‌ను ఉపయోగించే కర్మాగారాలకు 10 నుంచి 20 మందికి, విద్యుత్ వినియోగించని వాటికి 20 నుంచి 40 మంది కార్మికులకు ఈ నిబంధన వర్తింపు పరిమితిని పెంచారు. కాంట్రాక్ట్ లేబర్ లైసెన్సింగ్ పరిమితిని 20 నుంచి 50 మంది కార్మికులకు పెంచారు. చట్టపరమైన చర్యలు తీసుకోవానికి ముందుగా 30 రోజుల నోటీసు ఇవ్వటం తప్పనిసరి చేశారు.

పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (పెసో) జారీ చేసే లైసెన్సుల చెల్లుబాటు కాలాన్ని అయిదేళ్ల నుంచి పదేళ్లకు పొడిగించటం వల్ల తరచూ రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం తప్పింది. డిజిటలీకరణ వల్ల పెసో మాడ్యూళ్లన్నీ నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ (ఎన్ఎన్‌డబ్ల్యూఎస్)తో అనుసంధానమయ్యాయి. జిల్లా అధికారుల ద్వారా ఆన్‌లైన్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్ఓసీలు) జారీ చేస్తుండగా... మహిళలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) వారికి ఫీజుల విషయంలో సడలింపు ఇచ్చారు. వలస పాలన కాలం నాటి బాయిలర్ల చట్టం-1923 స్థానంలో బాయిలర్ల చట్టం-2025 అమల్లోకి వచ్చింది.

ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) విషయంలో 17 రంగాలను ఆటోమేటిక్ రూట్‌లోకి మార్చారు. రక్షణ రంగంలో కొత్త పారిశ్రామిక లైసెన్సుల కోసం ఆటోమేటిక్ రూట్ ద్వారా ఎఫ్‌డీఐ పరిమితిని 49 నుంచి 74 శాతానికి పెంచారు. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 2021లో 49 శాతం నుంచి 74 శాతానికి పెంచగా, 2026 నాటికి ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా భారతదేశంలోనే పెట్టుబడి పెట్టే బీమా సంస్థలకు 100 శాతానికి పెంచారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఈ రంగం దాదాపు 8.79 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎఫ్‌డీఐలను ఆకర్షించింది.

టెలికమ్యూనికేషన్స్, నాన్-షెడ్యూల్డ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్, పౌర విమానయానంలో గ్రౌండ్ హ్యాండ్లింగ్, శాటిలైట్ కాంపోనెంట్ తయారీ, బ్రాడ్‌కాస్టింగ్ డిస్ట్రిబ్యూషన్ రంగాల్లో ఆటోమేటిక్ రూట్ ద్వారా 100 శాతం వరకు ఎఫ్‌డీఐని అనుమతిస్తారు.

2014-15 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాల మధ్య భారత్ 843 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎఫ్‌డీఐలను స్వీకరించింది. అంతకుముందు పన్నెండేళ్లలో వచ్చిన 313 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 169 శాతం అధికం. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్‌డీఐ ప్రవాహం రికార్డు గరిష్ట స్థాయికి 94.53 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ (ఎన్ఎన్‌డబ్ల్యూఎస్) 15,49,850 దరఖాస్తులను స్వీకరించింది. 5,76,778 వ్యాపారాలను నమోదు చేసుకుంది. 8.5 లక్షలకుపైగా ఆమోదాలను తెలిపింది. సెప్టెంబర్ 2021లో దీని ప్రారంభ సమయంలో 142 కేంద్ర అనుమతులు, 14 రాష్ట్రాలు, యూటీలు మాత్రమే ఉండగా... ప్రస్తుతం ఈ వేదికలో 327 కేంద్ర, 3,452 రాష్ట్ర సేవలతో కలిపి మొత్తం 3,779 సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ వ్యవస్థలో 34 రాష్ట్రాలు, యూటీలు, 32 కేంద్ర మంత్రిత్వశాఖలు, విభాగాలు భాగస్వాములవగా... 18 కేంద్ర మంత్రిత్వశాఖలు ఎన్ఎన్‌డబ్ల్యూఎస్‌ను ఉపయోగిస్తున్నాయి.

నో యువర్ అప్రూవల్స్ (కేవైనీ) మాడ్యూల్ ద్వారా వ్యాపారాలకు వర్తించే కేంద్ర, రాష్ట్ర అనుమతులను ముందుగానే తెలుసుకోవచ్చు. ఇది 8,000కి పైగా అనుమతులకు సంబంధించిన సమాచారాన్నిస్తుంది. వీటిలో 592 కేంద్ర, 2,233 రాష్ట్ర అనుమతులతో కలిపి మొత్తం 2,825 అనుమతులు కేవైనీ ద్వారా అనుసంధానమయ్యాయి. ఒకే సమాచారాన్ని పదే పదే నమోదు చేసే విధానానికి స్వస్తి పలికేందుకు, 89 సాధారణ డేటా ఫీల్డ్‌లు 285 అనుమతుల్లో ఆటోమేటిక్‌గా సమాచారాన్ని నింపే వెసులుబాటును కల్పించారు. పారిశ్రామికవేత్తలు సులభంగా అర్థం చేసుకునేందుకు 22 భారతీయ భాషల్లో ఈ పోర్టల్ అందుబాటులో ఉంది.

అనుమతుల ప్రక్రియను పూర్తిగా తొలగించేందుకు కూడా ఎన్ఎన్‌డబ్ల్యూఎస్ ఉపయోగపడుతుంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసీఏ), వస్తు, సేవల పన్ను వ్యవస్థ (జీఎస్‌టీఎన్) తదితర డేటాబేస్‌ల నుంచి సమాచారాన్ని సేకరించి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రెన్యూర్ మెమొరాండం (ఐఈఎం)ను ఎలాంటి శాఖాపరమైన అనుమతి లేకుండానే ఆటో-జనరేట్ చేస్తున్నారు. ఎన్ఎస్‌డబ్ల్యూఎస్, వీసా పోర్టల్ మధ్య ఏపీఐ అనుసంధానం ద్వారా సంబంధిత మంత్రిత్వశాఖ అనుమతి లేకుండానే విదేశీ నివాసుల కోసం ఈ-బీ4 ప్రొడక్షన్ వీసా స్పాన్సర్‌షిప్ లెటర్లు జెనరేట్ అవుతున్నాయి.

ఎన్నో ఎన్నో నియంత్రణపరమైన అనుమతులు, నిబంధనల కోసం ఒకే వేదికను అందించే సమగ్ర డిజిటల్ వేదికలుగా సింగిల్ విండో సిస్టమ్స్‌ను (ఎన్‌డబ్ల్యూఎన్) ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని రాష్ట్రాలు, యూటీలను ప్రోత్సహించారు. ఈ విధానం సింగిల్ సైన్-ఆన్, సింగిల్ బిజినెస్ ఐడీ, నో యువర్ అప్రూవల్స్, కామన్ అప్లికేషన్ ఫారమ్‌లు, ఆన్‌లైన్ చెల్లింపులు, తనిఖీ నిర్వహణ, దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, రియల్ టైమ్ డాష్‌బోర్డుల వంటి అధునాతన సౌకర్యాలను కల్పిస్తుంది. ఇవన్నీ శాఖల మధ్య సమన్వయం, సమర్థవంతమైన డిజిటల్ ప్రాసెసింగ్ ద్వారా సజావుగా అమలవుతున్నాయి.

విధానపరమైన సంక్లిష్టతలను తగ్గించటం, భౌతిక పరస్పర సంబంధాలను తగ్గించటం, పారదర్శకతను పెంచటం, సకాలంలో సేవలను అందించటమే ఈ కార్యక్రమాల ఉద్దేశం. ఈ సంస్కరణలన్నీ సరళమైన, డిజిటల్, సులభతరమైన నియంత్రణ వ్యవస్థ దిశగా మార్పును సూచిస్తాయి. దీనివల్ల వ్యాపారాలను నులువుగా ప్రారంభించేందుకు, వృద్ధి చేసేందుకు, పెట్టుబడులు పెట్టటానికి వీలవుతుంది.

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి

ఎస్పీ డాక్టర్ శబరీష్

వరంగల్, అక్టోబర్ 29: రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. గురువారం 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల' సందర్భంగా తొర్రూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో బృహత్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? దేశ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

సమాజంలో ఎందరో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఎందరో ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐలు గణేష్, పవన్, ఎస్సైలు మహేందర్ రెడ్డి, ప్రమోద్ కుమార్, సతీష్‌లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

జీడబ్ల్యూఎంసీ కమిషనర్

వరంగల్, అక్టోబర్ 29: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని, వీధి కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను వేగవంతం చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో అగ్నిమాపక భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. గురువారం నగరంలోని ఒకటో డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్.. ఇంటింటి చెత్త సేకరణ, స్వచ్ఛ ఆటోల పనితీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలకు సూచించారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం హసన్‌పర్తిలోని జంతు జనన నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని సందర్శించి, కుక్కలకు నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను పరిశీలించారు. వాటి సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు రోడ్డులోని రినోవా ఆసుపత్రి, కిట్స్ కళాశాలలో నూతనంగా నిర్మించిన విద్యాభవనాన్ని సందర్శించి అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఏఎఫ్ఓ రాజేశ్వర్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

అధికారులకు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశం



వరంగల్, అక్టోబర్ 29: హనుమకొండ జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.

గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్నతో కలిసి బండ్‌పై జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. రిటైనింగ్ వాల్, గ్రిల్స్, టైల్స్, వాష్‌రూమ్‌లు, లైటింగ్, పెయింటింగ్, జిమ్, కాంపౌండ్ వాల్ పనుల పురోగతిని సమీక్షించారు. ఫుడ్ జోన్ల వద్ద సీటింగ్, వాల్ పెయింటింగ్, గ్రీనరీ, పిల్లల ఆటస్థలానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఫుడ్ కోర్టులకు రంగులు వేయించేందుకు ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని, విద్యుత్ దీపాల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలు, పారిశ్రామికోద్యమ స్ఫూర్తిని గుర్తిస్తూ... 'జాతీయ అంకుర సంస్థల పురస్కారాలు' 6వ ఎడిషన్‌నకు ప్రారంభించిన డీపీఐఐటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: భారత అంకుర సంస్థల రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) ప్రతిష్ఠాత్మక 'జాతీయ అంకురసంస్థల పురస్కారాల' 6వ ఎడిషన్‌ను (ఎన్ఎస్ఏ-6.0) అధికారికంగా ప్రారంభించింది. 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశంలో వినూత్న ఆవిష్కరణలను, పారిశ్రామిక నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించడమే ఈ పురస్కారాల ముఖ్య ఉద్దేశం. ఈ పురస్కారాల ద్వారా దేశవ్యాప్తంగా అంకురసంస్థల వ్యవస్థకు మరింత ఊతం లభించనుంది.

దేశంలో బలమైన, సమగ్రమైన, సరికొత్త ఆవిష్కరణలతో కూడిన పారిశ్రామిక రంగాన్ని నిర్మించేందుకు 2016 జనవరి నెలలో ప్రారంభమైన ప్రతిష్ఠాత్మక 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమం... 2026 నాటికి విజయవంతంగా పదేళ్లు పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా 2019లో ప్రారంభమైన 'జాతీయ అంకురసంస్థల పురస్కారాలు' ఇప్పుడు స్టార్టప్ ఇండియా కార్యక్రమానికి కీలకంగా మారాయి. పారిశ్రామిక నైపుణ్యాలను గుర్తించడంతో పాటు, వివిధ రంగాల్లో ఎదురవుతున్న కీలక సవాళ్లకు సరికొత్త పరిష్కారాలను చూపే ఆవిష్కరణలను దేశవ్యాప్తంగా ప్రదర్శించడానికి ఈ పురస్కారాలు ఒక అద్భుతమైన వేదికను అందిస్తున్నాయి.

విశిష్టమైన ఆవిష్కరణలు, వేగంగా వృద్ధి చెందే సామర్థ్యం, సుస్థిరత, సామాజిక-ఆర్థిక రంగాలపై సానుకూల ప్రభావం చూపే అంకురసంస్థలను గుర్తించి, సత్కరించడమే జాతీయ అంకురసంస్థల పురస్కారాల ప్రధాన లక్ష్యం.

గత అయిదు ఎడిషన్లు సాధించిన అద్భుత విజయాలు స్ఫూర్తిగా... ప్రస్తుత 'ఎన్ఎస్ఏ-6.0' సరికొత్త లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. నవకల్పనలతో కూడిన పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడే స్థాయికి భారతీయ అంకురసంస్థలను ఎదిగేలా చేయడం ద్వారా దేశీయ అంకుర సంస్థల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఇది కృషి చేస్తుంది.

దేశంలో వేగంగా విస్తరిస్తున్న అంకురసంస్థల రంగం, సరికొత్త సాంకేతికతలు, దేశ ప్రగతి ప్రాధాన్యాలకు అద్దం పడుతూ... ఈ ఏడాది మొత్తం 20 ప్రధాన రంగాలు, మూడు ప్రత్యేక విభాగాల్లో అత్యుత్తమ ఆవిష్కరణలు, పారిశ్రామిక ప్రతిభను గుర్తించేందుకు 'ఎన్ఎస్ఏ-6.0' పురస్కారాలను రూపొందించారు. దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆరో ఎడిషన్‌లో కొత్తగా బయోమాన్యుఫ్యాక్చరింగ్... కన్స్యూమర్ ఇండస్ట్రీస్... రక్షణ-భద్రత... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సాంప్రదాయిక వారిశ్రమలు, జీవనోపాధి... విద్య-నైపుణ్యాభివృద్ధి... ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్లు, అధునాతన తయారీ... క్రీడలు, ఫిట్నెస్, స్పోర్ట్స్-టెక్... ఫ్యూచర్ మొబిలిటీ, ఆటోమోటివ్... సముద్ర, నీలి ఆర్థిక వ్యవస్థ... అంతరిక్ష సాంకేతికత, డ్రోన్స్, ఏరోస్పేస్... టెలికాం, కనెక్టివిటీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్... ప్రయాణం, పర్యాటకం, ఆతిథ్యం అనే 12 రంగాలను ప్రవేశపెట్టారు.

జాతీయ అంకురసంస్థల పురస్కారాలు-6.0లోని మూడు ప్రత్యేక పురస్కార విభాగాల్లో... ఈ సంవత్సరం మహిళల నేతృత్వంలోని అత్యుత్తమ అంకుర సంస్థ, ఈశాన్య రాష్ట్రాల్లోని అత్యుత్తమ అంకురసంస్థ పురస్కారాలతో పాటు ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన 'స్టూడెంట్ ఇన్నోవేటర్ / ఔత్సాహిక పారిశ్రామికవేత్త' పురస్కారం కింద నాలుగు నబ్-కేటగిరీల విజేతలకు బహుమతి కోసం మొత్తం రూ. 25 లక్షలు కేటాయించారు.

జాతీయ అంకురసంస్థల పురస్కారాల విజేతలకు నగదు బహుమతితో పాటుగా... దేశీయ అంకురనంస్థల రంగంలో గుర్తింపునిచ్చే మరిన్ని అద్భుత ప్రయోజనాలూ లభించనున్నాయి. ఇందులో భాగంగా నిపుణుల మార్గదర్శనం, ప్రముఖ పెట్టుబడిదారులతో అనుసంధానం, మార్కెట్ ప్రవేశం, ప్రముఖ పరిశ్రమలతో భాగస్వామ్యాలు సహా దేశవ్యాప్త అంకురసంస్థల వ్యవస్థలో తమ బ్రాండ్ ప్రతిష్ఠను మరింత పెంచుకునేందుకు వీలుగా విస్తృత ప్రచారం వంటి సదుపాయాలనూ కేంద్ర ప్రభుత్వం కల్పించనుంది.

'ఎన్ఎస్ఏ-6.0' పురస్కారాలు కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా... దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వేగంగా ఎదుగుతున్న పారిశ్రామిక వ్యవస్థలతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అంకురసంస్థలను దీనిలో పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నాయి.

ఈ పురస్కారాల ప్రచారం, భాగస్వామ్యం, మూల్యాంకన ప్రక్రియ విజయవంతం కోసం కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక-అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఈ విభాగం... కేంద్ర మంత్రిత్వశాఖలు-విభాగాలు, రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, ఇంక్యుబేటర్లు, విద్యాసంస్థలు, బ్యాంకులు-ఆర్థిక సంస్థలు, ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, ఇండస్ట్రీ అసోసియేషన్లతో పాటు అంకురసంస్థల రంగానికి చెందిన ఇతర కీలక భాగస్వాములందరినీ సమన్వయం చేస్తుంది.

మన భవిష్యత్తు మన చేతులు, చేతల్లోనే ఉంది

లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ రచయిత, కాలమిస్ట్, మోటివేషనల్ స్పీకర్



హైదరాబాద్, అక్టోబర్ 29: మన ఉజ్వల భవిష్యత్తుకు నిర్మాతలు మనమే అని, మన క్రమశిక్షణ కలిన చేతలతోనే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుంటామని ప్రముఖ రచయిత, కాలమిస్ట్, మోటివేషనల్ స్పీకర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు చెన్నూరు, దండెపెల్లి పిఎమ్ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడం, ఏ రోజుకు ఆ రోజు గడిచిన పాఠాలను పుస్తకాల్లో చదివి అర్థం చేసుకోవడం వల్ల పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మన దినచర్య సక్రమంగా ఉంటే సగం విజయం వరించినట్లే అని అభిప్రాయపడ్డారు. పాఠశాల తరగతి గదిలో ఏకాగ్రతతో పాఠాలను వినడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో 4 గంటల పాటు చదవడం లేదా రాయడం దినచర్యలో భాగం కావాలని అన్నారు. విద్యతో పాటు వివేకం, చదువుతో పాటు సంస్కారం పెంపొందించుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి విద్యార్థి తన పరీక్షల్లో గతంతో పోల్చితే అధిక మార్కులు సాధించి తమ నత్తా చాటుకోవాలని అన్నారు. పాఠశాల హెచ్ఎం ఫణి రాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చెన్నూరు లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు.

'ప్రత్యేక ప్రచార కార్యక్రమం-6'లో భాగంగా స్వచ్ఛత లక్ష్యాలను అధిగమించిన ఈసీఐల్.. మరిన్ని విజయాలపై కన్ను

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: బొగ్గు శాఖ ఆధీనంలోని కోల్ ఇండియాకు అనుబంధ సంస్థ అయిన ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (ఈసీఐల్) 'ప్రత్యేక ప్రచార కార్యక్రమం-6'లో భాగంగా తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించింది. స్థల కవరేజీలో లక్ష్యానికి మించి 107 శాతం పురోగతిని సాధించడంతో పాటు, సుమారు 4 లక్షల చదరపు అడుగుల జాగాను పునర్వినియోగంలోకి తీసుకువచ్చింది. తుక్కును విక్రయించి, సంస్థ రూ.2.3 కోట్లు రాబట్టింది.

అక్టోబర్ 2 నుంచి 25వ తేదీ మధ్య కాలానికిగాను ప్రగతి నివేదికను ఈసీఐల్ విడుదల చేసింది. దీనిలో పేర్కొన్న ప్రకారం, మొత్తం 30 స్థలాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, 32 స్థలాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో లక్ష్యానికి మించి, 106.7 శాతం ఫలితాన్ని సాధించినట్లయింది. సంస్థ 2,08,052 చదరపు అడుగుల జాగాను పునర్వినియోగానికి అనువైందిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అంతకన్నా ఎక్కువగా 3,98,505 చ.అ. స్థలాన్ని పునరుద్ధరించింది. అంటే ఫలితాల సాధన 191.5 శాతంగా లెక్క తేలింది.

స్వచ్ఛతతో ముడిపడిన రెండు కొలమానాలను ఇప్పటికే అధిగమించడంతో, ఈసీఐల్ దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం తుది దశలో మరిన్ని విజయాలను నమోదు చేసేందుకు సన్నద్ధమైంది. పనిప్రదేశాల్లో జోరుగా స్వచ్ఛత పరిరక్షణకు పూనుకోవడం, అదనపు స్థలం పునరుద్ధరణ, పాలనా సంస్కరణలను వ

ఆర్థిక వ్యవస్థకు పునాది పొదుపు

అక్టోబర్ 30.. ప్రపంచ పొదుపు దినోత్సవం

ప్రపంచ పొదుపు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 30న నిర్వహిస్తారు. సామాన్య పౌరులకి పొదుపు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.

స్పెయిన్లో 1921 లో మొదటి జాతీయ పొదుపు దినోత్సవం జరుపుకున్నారు.1924లో ఇటలీలోని మిలన్ నగరంలో జరిగిన మొదటి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబర్ 30ని ప్రపంచ పొదుపు దినోత్సవంగా ప్రకటించింది. ఇటాలియన్ ప్రొఫెసర్ ఫిలిప్పో రవిజ్జా ఈ రోజును "అంతర్జాతీయ పొదుపు దినం" గా ప్రకటించారు. 'ప్రపంచ పొదుపు దినం' అని కూడా పిలుస్తారు. పొదుపు కాంగ్రెస్ యొక్క తీర్మానాల్లో, 'ప్రపంచ పొదుపు దినం' ప్రపంచ వ్యాప్తంగా పొదుపుల ప్రోత్సాహానికి అంకితమైన రోజుగా నిర్ణయించ బడింది. ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పొదుపును ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా వున్న బ్యాంక్యులన్ని ప్రపంచ పొదుపు దినోత్సవంను జరుపు కోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రపంచమంతా 'ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్స్ ఇన్స్టిట్యూట్' కి చెందిన 940 సేవింగ్స్ బ్యాంక్స్ క్రియాశీలకంగా, నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయి. భారత దేశం లోనూ అక్టోబర్ 30న ఈ పొదుపు దినోత్సవం జరుపు కుంటారు. పొదుపు స్త్రీ, పురుషులు అనే భేదం లేకుండా చిన్న పెద్ద ప్రతి ఒక్కరూ పొదుపు చేయడానికి అర్హులే. అయితే పొదుపు అనేది అన్ని విషయాలకు వర్తిస్తుంది. విద్యుత్, నీటిని, ఆహారాన్ని, అనవసరంగా వృధా చేయకుండా పొదుపు చేసే ఉద్దేశంతో ఈ దినోత్సవం ప్రారంభించారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ప్రపంచ పొదుపు దినం 1955 మరియు 1970 మధ్య సంవత్సరాలలో దాని ప్రజాదరణ యొక్క గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇది ఆచరణాత్మకంగా కొన్ని దేశాలలో నిజమైన సంప్రదాయంగా మారింది. మన పెద్దలు నిరంతరం మనం సంపాదించే దానికంటే



తక్కువ ఖర్చు చేసి భవిష్యత్తులో ఉపయోగం కోసం కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చెబుతారు. వారు మన ఆదాయానికి అనుగుణంగా డబ్బు ఖర్చు చేయమని కూడా బోధిస్తారు మరియు మా ఖర్చులు మన ఆదాయానికి మించ కూడదు.

పొదుపు విజయానికి మార్గం. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించ బడుతుంది.

పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు.

ఈ రోజు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు, ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపు కుంటాయి, గృహాలకు మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు పొదుపు యొక్క ప్రాముఖ్యతపై ప్రజల అవగాహన పెరుగుతుంది.

వారు పొదుపు ఎందుకు ముఖ్యం, ప్రపంచ పొదుపు దినోత్సవం చరిత్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థలో పొదుపు పాత్ర మరియు ప్రతి డిపాజిటర్ దాని అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది వంటి అంశాలను హైలైట్ చేసే ఉపన్యాసాలు నిర్వహిస్తారు. కుటుంబాలు, పిల్లలు మరియు తద్వారా మొత్తం సమాజాన్ని ఆదా చేయడం మరియు పొదుపు యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ఒప్పించడం ఈ దినం లక్ష్యం.

పొదుపు అనేక రూపాల్లో చేయవచ్చు. మీ విద్యుత్ మరియు టెలిఫోన్ ఖర్చులను కేంద్రీకరించడం ద్వారా మీరు ప్రారంభించ వచ్చు.

విద్యుత్తు విషయంలో ఒకరు అప్రమత్తంగా ఉండి, లైట్లు, ఫ్యాన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించిన వెంటనే ఆపి వేయవచ్చు.

అదేవిధంగా టెలిఫోన్ విషయంలో మీరు సరసమైన మోడల్ను కొనుగోలు చేయడం ద్వారా మరియు ఫోన్లో తక్కువ మాట్లాడటం ద్వారా ఆదా చేయవచ్చు.

పొదుపు మీకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, వ్యర్థాలను నివారించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయ పడుతుంది.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

అంతర్జాతీయ కరాటే కోచ్ ప్రవీణ్‌కు హీరో సుమన్ అభినందనలు



కరీంనగర్, అక్టోబర్ 29: (నేటినిజం ప్రతినిధి) శ్రీలంకలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోచ్‌గా వ్యవహరించి భారత జట్టుకు పతకాలు, ఛాంపియన్‌షిప్ కప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన మాడుగుల ప్రవీణ్‌ను ప్రముఖ సినీ నటుడు హీరో సుమన్ అభినందించారు.

భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌ను హైదరాబాద్‌లో శాలువాతో సత్కరించి ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికపై దేశానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.

భవిష్యత్తులోనూ తన ప్రతిభతో గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మరింత మంచి పేరు తీసుకురావాలని సుమన్ ఆకాంక్షించారు.

చలో కరీంనగర్ పాదయాత్రను విజయవంతం చేయాలి

నవంబర్ 5న బండి సంజయ్ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర
బీజేపీ పట్టణ సమావేశంలో నాయకుల పిలుపు



రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 29: (నేటినిజం ప్రతినిధి): నవంబర్ 5న గురువారం కరీంనగర్‌లో బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. స్థానిక పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన బీజేపీ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ఐక్యతకు విఘాతం కలిగించే శక్తుల చర్యలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా కరీంనగర్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతనంగా జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన చిట్యాల రాజు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నేరెళ్ల సాయికుమార్, పట్టణ ఎండోమెంట్ కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన రేణుకింద అశోక్, కో-కన్వీనర్‌గా ఎన్నికైన బిల్లా కృష్ణారెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోల కృష్ణస్వామి, నాయకులు రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ కొండ్లీపు ముత్యం, రేగుల శ్రీకాంత్, వాసం మల్లేశం, యాదవ్, రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, ఎర్ర కమలాకర్, కటకం శ్రీనివాస్, చిక్కుడు మల్లేశం, చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్'

అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు ప్రదర్శన..
100 మంది కళాకారులు, గ్యాలరీల భాగస్వామ్యం



హైదరాబాద్, అక్టోబర్ 29: దేశంలోని ప్రముఖ సమకాలీన కళా ప్రదర్శన వేదికల్లో ఒకటైన 'కళా స్పందన ఆర్ట్ ఫెయిర్' రెండో సంచిక హైదరాబాద్‌లో జరగనుంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నంబర్ 12లో ఉన్న కళింగ కల్చరల్ సెంటర్‌లో ఈ ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇండియన్ ఆర్ట్ ఫెయిర్, ఎగ్జాబీమ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. అక్టోబర్ 30న మధ్యాహ్నం 2 గంటలకు ప్రముఖ వ్యక్తి చేతుల మీదుగా ప్రదర్శన ప్రారంభం కానుంది.కళాకారులు తమ సృజనాత్మక ప్రతిభను తక్కువ ఖర్చుతో ప్రదర్శించేందుకు, కళాభిమానులు నేరుగా కళాకారుల నుంచి చిత్రాలను కొనుగోలు చేసేందుకు ఈ వేదిక అవకాశం కల్పిస్తోంది. కళాకారులకు, కళాభిమానులకు మధ్య వారధిగా నిలుస్తూ ఎలాంటి మధ్యవర్తి కమిషన్ లేకుండా కళాకృతుల కొనుగోలు, విక్రయాలను ప్రోత్సహిస్తోంది. 2015 నుంచి ముంబై, పుణెలలో ఆర్ట్ ఫెయిర్‌లను నిర్వహిస్తున్న సంస్థలు ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీలకు కూడా విస్తరించాయి.వెయ్యికి పైగా కళాకృతులుఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 100 మందికి పైగా కళాకారులు, ఆర్ట్ గ్యాలరీలు పాల్గొని సుమారు వెయ్యి కళాకృతులను ప్రదర్శించనున్నారు. సంప్రదాయ చిత్రకళ నుంచి ఆధునిక కళారూపాల వరకు విభిన్న కళాకృతులు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఆయిల్, వాటర్, యాక్రిలిక్, మిశ్రమ మాధ్యమ చిత్రాలు, రెసిన్ ఆర్ట్, కేరళ కుడ్యచిత్రాలు, మధుబని, మండల, తంజావూరు చిత్రకళ, ఒడిశా పటచిత్రాలు, శిల్పాలు, సిరామిక్ కళాకృతులు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

జాతీయ త్రోబాల్ పోటీలకు కరీంనగర్ విద్యార్థి



కరీంనగర్, అక్టోబర్ 29: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో నిర్వహించనున్న 34వ సబ్‌జూనియర్ జాతీయ స్థాయి త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. స్థానిక సన్‌సైన్ గ్లోబల్ స్కూల్‌కు చెందిన రేహాన్ అబ్దుల్లా ఈ నెల 30, 31 తేదీలతో పాటు నవంబర్ 1న జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న రేహాన్ అబ్దుల్లాను కరీంనగర్ జిల్లా త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఫరూఖ్ అహ్మద్ ఖాన్‌లను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి, కార్యదర్శి టి. కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో రేహాన్ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మార్కెట్ సందర్శనతో విద్యార్థులకు ప్రాయోగిక పాఠాలు



కరీంనగర్, అక్టోబర్ 29: (నేటినిజం ప్రతినిధి) విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలను పరిశీలించి వాటి పోషక విలువలు, ఆరోగ్యానికి వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. వ్యాపారులు తూకాలు వేసే విధానం, నగదు లావాదేవీలు, చిల్లర లెక్కించడం వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. రైతులు, విక్రేతలతో మాట్లాడి వారి దైనందిన శ్రమ, వ్యాపార నిర్వహణ గురించి తెలుసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ.. పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. చిన్నతనం నుంచే పౌష్టికాహారం, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు విముక్తి దిశగా అడుగులు..

రూ.17 కోట్ల నిధులు మంజూరు– కోతిరాంపూర్ చౌరస్తాలో పార్టీలకతీతంగా సంబరాలు
కేంద్ర మంత్రులకు కార్పొరేటర్ మాసం గణేష్ కృతజ్ఞతలు



కరీంనగర్, అక్టోబర్ 29: (నేటినిజం ప్రతినిధి) నగరవాసులను దశాబ్దాలుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం, కాలుష్య సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు (బయోమైనింగ్), పారిశుద్ధ్య ఆధునీకరణకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ.17 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో కోతిరాంపూర్ చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కోలగాని శ్రీనివాస్‌తో పాటు నగరపాలక సంస్థ ప్రతినిధులు, అధికారులు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నిరంతర కృషి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఇచ్చిన హామీతో నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. బయోమైనింగ్ ప్రక్రియ పూర్తయితే దుర్గంధం, కాలుష్యం నుంచి నగరవాసులకు ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరో రూ.80 కోట్ల నిధులతో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు.బీఆర్ఎస్‌పై మాసం గణేష్ విమర్శలుడంపింగ్ యార్డ్ సమస్యపై బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేయడం మానుకోవాలని మాసం గణేష్ విమర్శించారు. గత పదేళ్ల పాలనలో ఈ సమస్యను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రజలు దుర్గంధం, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు. నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్, మ్యాకల వెంకటేష్, వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు, ఆటోనగర్ వాసులు, ఆటో యూనియన్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశంతో భారతదేశంలో తన ఉనికిని విస్తరిస్తున్న విలియం గ్రాంట్ & సన్స్



హైదరాబాద్, అక్టోబర్ 29: భారతదేశంలో కీలకంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తన పంపిణీని విస్తరించుకునేందుకు, తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు కంపెనీ అనుసరిస్తున్న వ్యూహంలో ఈ మార్కెట్ ప్రవేశం మరో ముందడుగు.స్వతంత్ర, కుటుంబ యాజమాన్యంలోని గ్లోబల్ స్పిరిట్స్ కంపెనీ విలియం గ్రాంట్ & సన్స్, భారతదేశం అంతటా తన నిరంతర విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశిస్తున్నట్లు నేడు ప్రకటించింది.దీనితో విలియం గ్రాంట్ ఁ సన్స్ గ్లెన్‌ఫిడిచ్ 12-ఏళ్లు, 15-ఏళ్ల సింగిల్ మాల్ట్స్, మంకీ షోల్డర్, హెండ్రిక్స్ జిన్, గ్రాంట్స్ విస్కీ పోర్ట్‌ఫోలియోతో సహా పలు ప్రముఖ గ్లోబల్ బ్రాండ్‌లు రాష్ట్రానికి అందుబాటులోకి వచ్చాయి. మొదటి దశలో, కీలక పట్టణాలు, వాణిజ్య కేంద్రాలలో ప్రాధాన్యత కలిగిన రిటైల్, ఆన్-ట్రేడ్ ఛానెళ్లలో లభ్యతను పెంచడంపై దృష్టి సారిస్తారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దశలవారీగా విస్తరణ జరుగుతుంది.భారతదేశంలో తమ పంపిణీ విస్తరణను బలోపేతం చేసేందుకు, తమ పోర్ట్‌ఫోలియోకు అందుబాటును మెరుగుపరచేందుకు, వ్యూహాత్మకంగా ముఖ్యమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సుస్థిరమైన ఉనికిని నెలకొల్పడానికి విలియం గ్రాంట్ & సన్స్ అనుసరిస్తున్న విస్తృత వ్యూహంలో భాగంగా ఈ మార్కెట్ ప్రవేశం ఉంది.విలియం గ్రాంట్ ఁ సన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కార్తిక్ మొహింద్రా మాట్లాడుతూ, "భారతదేశంలో మా కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన చేర్పు. దేశంలో మా వ్యాపార నిరంతర అభివృద్ధిలో ఇది తదుపరి అడుగును సూచిస్తుంది. మేము విస్తరిస్తున్నప్పుడు, మా దృష్టి కేవలం కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడంపైనే కాకుండా, సరైన పోర్ట్‌ఫోలియో, బలమైన వాణిజ్య భాగస్వామ్యాలు, మా బ్రాండ్‌ల వెనుక నిరంతర పెట్టుబడితో వాటిని ఆలోచనాత్మకంగా నిర్మించడంపై ఉంది" అని అన్నారు .దీని గురించి మరింత మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో మేము గణనీయమైన దీర్ఘకాలిక అవకాశాన్ని చూస్తున్నాము. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ప్రీమియం స్పిరిట్స్ వినియోగదారులను ప్రతిబింబించే విధంగా బలమైన లభ్యతను నిర్మించడం, సరైన ఛానెల్ మిశ్రమాన్ని అభివృద్ధి చేయడం, మా బ్రాండ్‌లకు ప్రాసంగికతను సృష్టించడం మా విధానం అవుతుంది" అని తెలిపారు.విలియం గ్రాంట్ & సన్స్, మార్కెట్‌లో పోర్ట్‌ఫోలియోను స్థాపించడానికి పంపిణీదారులు, రిటైలర్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్పిటాలిటీ భాగస్వాములతో సన్నిహితంగా పనిచేస్తూ, రిటైల్ మరియు ఆన్-ట్రేడ్ ఛానెళ్లలో తమ ఉనికిని చాటుకుంటుంది.

హెరిటేజ్ ఫుడ్స్‌లో లివో యోగర్ట్ వ్యాపార విలీనం



హైదరాబాద్, అక్టోబర్ 23: హెరిటేజ్ ఫుడ్స్ తన అనుబంధ సంస్థ హెరిటేజ్ నోవాండీ ఫుడ్స్ లిమిటెడ్‌ను మాతృ సంస్థలో విలీనం చేయాలని నిర్ణయించింది. నోవాండీ ఫుడ్స్ ఆధ్వర్యంలో లివో బ్రాండ్‌తో పెరుగు ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఈ విలీనం ద్వారా కార్యకలాపాలను సరళీకరించడంతో పాటు విలువ ఆధారిత పాల ఉత్పత్తుల వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.భారత పెరుగు మార్కెట్‌లో లివో ఐదో స్థానంలో ఉన్న బ్రాండ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. హెరిటేజ్ ఫుడ్స్ విస్తృత పంపిణీ వ్యవస్థ, వినియోగదారులతో ఉన్న అనుబంధాన్ని ఉపయోగించుకొని లివో బ్రాండ్‌ను మరింత విస్తరించేందుకు ఈ విలీనం దోహదపడనుంది.నెయ్యి, వెన్న మినహా విలువ ఆధారిత పాల ఉత్పత్తుల వాటా 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పాల ఉత్పత్తుల ఆదాయంలో 35.4 శాతానికి చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది 31.3 శాతంగా ఉంది. రానున్న మూడేళ్లలో ఈ వాటాను సుమారు 50 శాతానికి పెంచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

Printed, Published and owned by
VEENADAS, at Freedom Publications,
SRT-74, Jawahar nagar, Ashok nagar,
Hyderabad-500 020, Telangana. Published at
SRT-74, Jawahar nagar,
Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.